## పౌష్టికాహార పక్షోత్సవాలు

# విజయవంతంగా నిర్వహించాలి

– జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 08**

జిల్లాలో ఈ నెల 8వ తేదీ నుండి 22 వ తేదీ వరకు 15 రోజుల పాటు నిర్వహించనున్న 7వ పౌష్టికాహార పక్షోత్సవాలు (పోషణ్ పఖ్వాడా) విజయవంతంగా నిర్వహించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ. త మీమ్ అన్సారియా, అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో జరిగిన 7వ పౌష్టికాహార పక్షోత్సవాలు ప్రారంభ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ త మీమ్ అన్సారియా పాల్గొని మాట్లాడుతూ, ఈ నెల 8వ తేదీ నుండి 22 వ తేదీ వరకు 15 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 7వ పౌష్టికాహార పక్షోత్సవాలు రోజుకు ఒక కార్యక్రమంతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం మొదటి 1000 రోజుల (గర్భస్త దశ నుండి 2 సంవత్సరాల వరకు సంరక్షణపై శ్రద్ధ వహించుట, లబ్ధిదారులు స్వయంగా తమంతట తామే పోషన్ ట్రాకర్ లో నమోదు చేసుకునే విధానం పట్ల ప్రచారం చేయుట, కమ్యూనిటీ ఆధారిత నిర్వహణ కార్యక్రమం (సియంఏయం) అమలు చేయడం ద్వారా పిల్లలలో పోషకాహార లోపం నివారించడం, పిల్లల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకునేలా చేయడమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా రక్తహీనత కలిగిన కిషోర భాలికలపై, హై రిస్క్ ప్రేగ్నేట్స్, ఉబకాయ పిల్లలు, బరువు తక్కువ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి వారికి అవసరమైన పౌష్టికాహారం అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయడంతో పాటు పౌష్టికాహారం యొక్క ఆవశ్యకతను ప్రజలకు వివరించడం, అవగాహన కల్పించడం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. క్షేత్ర స్థాయిలో ఐసిడిఎస్., విద్య, హెల్త్, ఎంపీడిఓలు, మునిసిపల్ కమీషనర్లు, స్వయం సహాయక సంఘాల సభ్యులు సమన్వయంతో పనిచేసి ప్రజలను భాగస్వాములను చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఐసిడిఎస్ పిడి హేన సుజన మాట్లాడుతూ, 7వ పౌష్టికాహార పక్షోత్సవాలు ముఖ్య ఉద్దేశ్యంను వివరించారు. తొలుత 7వ పౌష్టికాహార పక్షోత్సవాలు భాగంగా రోజు వారీగా నిర్వహించు కార్యక్రమం వివరాలను ఐసిడిఎస్ సిడిపిఓ మాధవి వివరించారు. ఈ సందర్భంగా 7వ పౌష్టికాహార పక్షోత్సవాలుకు సంబంధించి ప్రచురించిన





గోడ స్టిక్కర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, మెప్మా పిడి శ్రీహరి, ఐసిడిఎస్ సిడిపిఓ లు, సూపర్వైజర్లు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్ ప్రకాశం

# పి - 4 తోనే పేదరిక నిర్మూలన సాధ్యం

– సీఎం చంద్రబాబు నాయుడు విజన్ తో రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు కృషి

– దేశంలోనే పెద్ద మొత్తంలో సామాజిక భద్రత ఫించన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే – రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు – డెహ్రాడూన్ చింతన్ శివిర్ సమావేశంలో మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 08**

పి - 4 తోనే పేదరిక నిర్మూలన సాధ్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన విజన్ తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు కృషి చేస్తున్నట్టు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తెలిపారు. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి వీరేంద్ర కుమార్ అధ్యక్షతన అన్ని రాష్ట్రాల సాంఘిక సంక్షేమ శాఖ మంత్రులతో ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్ లో రెండు రోజుల పాటు చింతన్ శివిర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి రెండవ రోజు సమావేశంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న పి - 4 పై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ ప్రజెంటేషన్ ని ఇతర రాష్ట్రాల మంత్రులు, అధికారులు ఆసక్తిగా తిలకించారు. ప్రజెంటేషన్ అనంతరం మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు తన విజన్ తో ఏపీలో పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్నారని అన్నారు. విజన్ 2047 లో భాగంగా ఉగాది నాడు పి – 4 పథకం ప్రారంభించి పేదలను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టారని, సమాజంలో 10 శాతం ఉన్న ధనవంతులు 20 ఉన్న పేదల అభివృద్ధికి సహకరించాలన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు ప్రత్యేకంగా ఈగల్ వ్యవస్థ తీసుకొచ్చి ఈగల్ పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేశామని, జిల్లా ఆస్పత్రులు, మెడికల్ కాలేజీల్లో డి ఎడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేసి సమర్థవంతంగా నిర్వహిస్తున్నాం అన్నారు. దేశంలోనే పెద్ద మొత్తంలో సామాజిక భద్రత ఫించన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఏపీలో వృద్ధులకు రూ. 4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల నుంచి రూ.15 వేలు ఫించన్ అందిస్తున్నామని పేర్కొన్నారు. పంచాయతీరాజ్, మునిసిపల్ శాఖల అనుసంధానంతో పారిశుద్ధ్య నిర్వహణను మిషన్ల ద్వారా నిర్వహించేందుకు కృషి చేస్తున్నాం అని తెలిపారు. ఇళ్ల నిర్మాణం కోసం కేంద్రం పీఎంఏవై కింద ఇచ్చే దానికి అదనంగా ఎస్టీలకు రూ. 75 వేలు, ఎస్సిలకు రూ. 50 వేలు ఏపీలో కూటమి ప్రభుత్వం ఇస్తోందని,పీఎం ఆదర్శ గ్రామ యోజన కింద కేంద్ర ప్రభుత్వం గ్రామానికి ఇస్తున్న రూ. 21 లక్షల్ని రూ.75 లక్షలు పెంచాలని విజ్ఞప్తి చేశారు. పుట్టుకతోనే పిల్లల్లో ఆటిజం, వినికిడి లోపాలు గుర్తించేందుకు ప్రత్యేక పరికరాల్ని ప్రతి మెడికల్



కాలేజీల్లో ఏర్పాటు చేసేందుకు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ సహకారం తీసుకోవాలని అన్నారు. వృద్ధులకు, ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులు ఇస్తున్నామని, వృద్ధుల కోసం అన్ని జిల్లాల్లో వృద్ధాశ్రమాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు. రూ. 143 కోట్లతో సంక్షేమ వసతి గృహాల్లో మరమ్మతులు చేయిస్తున్నామని, ఎస్సి కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధికి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి సహకరిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి మంత్రి డోలా ధన్యవాదాలు తెలిపారు.

## విద్యాశాఖ మంత్రి లోకేష్‌ను కలిసిన ఎంపి మాగుంట

కనిగిరిలో నవోదయ స్కూలు ఏర్పాటుకు వినతి



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 08**

ఉండవల్లిలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర విద్యా శాఖా మంత్రి, నారా లోకేష్ ని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి కలిశారు. ఒంగోలు పాలమెంటు నియోజకవర్గ పరిధిలోని కనిగిరిలో నవోదయ స్కూలును ఏర్పాటు చేయవలసినదిగా కోరారు. కనిగిరి ప్రాంతం వెనుకబడిన ప్రాంతమని, అధిక శాతం ప్రజలు వ్యవసాయం, వ్యయసాయ కూలీ పనులపై ఆధారపడి కార్పోరేట్ స్కూళ్ళలో చదివించలేక ఇబ్బంది పడుచున్నారని, కనిగిరిలో నవోదయ స్కూలును ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవలసినదిగా కోరారు. అలాగే ఒంగోలులోని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయంలో మౌలిక వసతులులేక విద్యార్థులు, ఉపాధ్యాయులు చాలా ఇబ్బందిపడుచున్నారని, అన్ని వసతుల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయవలసినదిగా విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి నారా లోకేష్ త్వరలోనే కేంద్రంతో సంప్రదించి కనిగిరిలో నవోదయ స్కూలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని, ఒంగోలులోని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయానికి కూడా నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

# ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

– యూనియన్ నేతలు డి సోమసుందర్, ఐవీ సుబ్బారావు, ఆలపాటిల పిలుపు

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 08**

వచ్చే మే నెలలో ఒంగోలులో జరుగు ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు ఏపీయూడబ్ల్యూజే 36వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయూ) కార్యదర్శి డి సోమసుందర్ జర్నలిస్టుల కు పిలుపునిచ్చారు. మే నెలలో జరగబోవు యూనియన్ రాష్ట్ర మహాసభలకు సంబంధించి సన్నాహక సమావేశం జిల్లా యూనియన్ కమిటి అధ్యక్షులు ఎన్వి రమణ అధ్యక్షతన మంగళవారం స్థానిక మల్లయ్య లింగం భవనంలో యూనియన్ విస్తృత సమావేశం జరిగింది. ముఖ్య అతిథి సోమసుందర్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రంలో ఏపీయూడబ్ల్యూజే, దేశంలో ఐజేయూ రాజీలేని పోరాటాలను కొనసాగిస్తూ అన్ని వర్గాల ప్రశంసలు పొందుతుందన్నారు. మహాసభలకు రాష్ట్రంలోని 26 జిల్లాలతో పాటు విజయవాడ అర్బన్, అమరావతి శాఖల నుండి, రాష్ట్ర కౌన్సిల్ ఐజేయూ సభ్యులు, ఇరుగు పొరుగు రాష్ట్రాలకు చెందిన యూనియన్ బాధ్యులు మొత్తం దాదాపు 300 మంది ప్రతినిథులు హాజరు కానున్నారని అన్నారు. గత ఏడు దశాబ్దాల కాలంలో యూనియన్ రోజురోజుకు మరింత బలోపేతం అవుతూ జర్నలిస్టుల ఆదరణను పొందుతుందన్నారు. ఏపీ యూనియన్ శాఖలో 10 వేల మందికి పైగా జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలపై ఒకవైపు పోరాటాలు మరోవైపు యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేపడుతూ దేశానికే ఏపీ ఆదర్శంగా నిలుస్తుందని డి సోమసుందర్ అన్నారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు మాట్లాడుతూ యూనియన్ రాష్ట్ర మహాసభలు ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఒంగోలులో 1987లో, 2002వ సంవత్సరంలో రెండుసార్లు జరిగాయని తిరిగి వచ్చే మే నెలలో జరగనున్నాయని అన్నారు. ఈ మహాసభలను విజయవంతం చేసేందుకు జిల్లా కమిటీ కృషి చేయాలని కోరారు. రాష్ట్ర విభజన సమయంలో యూనియన్ అనేక సవాళ్లను ఎదుర్కొన్నప్పటికీ వాటన్నింటిని అధిగమించి నేడు మరింత బలోపేతంతో ముందుకెళ్తుందని ఆయన అన్నారు. అర్హులైన వారందరికీ అక్రిడేషన్లు నివాస స్థలాలు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మొట్టమొదటగా 1996వ సంవత్సరంలో జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు మంజూరు చేయించిన ఘనత తమ యూనియనికే దక్కిందని ఆయన అన్నారు. త్వరలో జరగబోవు యూనియన్ మహాసభలో గత కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కర్తవ్యాలతో మరింత ముందుకెళ్లేం దుకు నూతన ఆలోచనలతో సమిష్టి నిర్ణయాలతో కార్యాచరణను రూపొందించడం జరుగుతుందని ఐవీ సుబ్బారావు అన్నారు.

ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు ఆలపాటి సురేష్ మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల కోసం ఏపీయూడబ్ల్యూజే నిజాయితీ, చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు. అందువల్లనే దేశంలోనే ఇతర రాష్ట్రాలకు ఏపీ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. యూనియన్ ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకనుగుణంగా యూనియన్ శాఖలన్నీ కృషి చేయాలని సురేష్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏచూరి శివ, యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ సురేష్, యూనియన్ జిల్లా కార్యదర్శి డి కనకయ్య, యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్, రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు, భక్తవత్సలం, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అసోసియేషన్ ఉ పాధ్యక్షులు కేవీ సురేష్ రెడ్డి, బాపట్ల జిల్లా యూనియన్ అధ్యక్షులు సీహెచ్ రాంబాబు, గుంటూరు జిల్లా కార్యదర్శి రాంబాబు, ఐజేయూ సభ్యులు కె శ్రీనివాస్, పల్నాడు జిల్లా యూనియన్ నాయకులు ఐజేయూ సభ్యులు శ్రీనివాస్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ అధ్యక్షులు బి వెంకటరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జి కాశీరావు, ఎం అల్లూరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.









## క్విస్ ఫ్యాకల్టీ దాయనేని ప్రవీణకు డాక్టరేట్



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 08**

ఒంగోలు క్విస్ కళాశాల సీఎస్ ఈ డిపార్ట్ మెంట్ కి చెందిన దాయనేని ప్రవీణ డాక్టరేట్ అందుకున్నారు. చెన్నైలోని భారత్ విశ్వవిద్యాలయం నుంచి ఆమె డాక్టరేట్ పొందారు. డేటా సైన్స్ ఎనాలసిస్ యూజింగ్ డీప్ లెర్నింగ్ టెక్నిక్స్ ఇన్ మైనింగ్ బయలాజికల్ డేటా అంశంలో ఆమె పరిశోధన చేశారు. భారత్ యూనివర్సిటీ సీఎస్ ఈ డిపార్ట్ మెంట్ కి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ శివరామన్ గైడెన్స్ లో రిసెర్చ్ చేసిన ప్రవీణ పీహెచ్ డీ పట్టా పొందారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రవీణను విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీ గాయత్రి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, ఐక్యూఏసీ హెడ్ డాక్టర్ ప్రశాంత్, సీఎస్ ఈ డిపార్ట్ మెంట్ హెచ్ వోడీ డాక్టర్ బుజ్జిబాబు, దాయనేని ధర్మా పాల్గొన్నారు. పీహెచ్ డీ చేసేందుకు సహకరించిన కాలేజి యాజమాన్యానికి ప్రవీణ ధన్యవాదాలు తెలియజేశారు.

## పెన్షనర్ల ఆరాధ్యుడు డిఎస్ నకారా జయంతి వేడుకలు




**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 8**

పెన్షనర్ల ఆరాధ్యుడు డిఎస్ నకారా గారి 111వ జయంతిసందర్భముగా విశ్రాంతఉద్యోగ సంఘం కార్యాలయము మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు జి రవీంద్రనాధ రెడ్డి ఆధ్వర్యంలో నకార విగ్రహానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు . జి రవీంద్రనాధ రెడ్డి మాట్లాడుతూ , నకార 8.4.1914 న జన్మించ్చారని . పెన్షనర్ల కొరకు సుప్రీంకోర్టులో 16 సంవత్సరములు నిరంతర పోరాటం జరిపి విశ్రాంత ఉద్యోగులకు పెన్షన్ల అర్హత కలిగించిన మహా మనిషి యని పేర్కొన్నారు. ఆయన చలువ వల్లే నేడు మనమంతా పెన్షన్ పొందగలుగుతున్నామనన్నారు. నాటి ఆయన కృషి, పోరాటం ఫలితంగానే ఎందరో విశ్రాంత ఉద్యోగుల సుఖ జీవితాన్ని గడుపుతున్నారని పేర్కొన్నారు.

## విద్యుత్తుకు అంతరాయం

**దొనకొండ మార్చ్ 8 పెన్ పవర్**

స్థానిక మండల కేంద్రంలో మంగళవారం విద్యుత్ శాఖ అధికారి ఎస్.కె నాగూర్ షరీఫ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సబ్ స్టేషన్ లో బ్రేకర్స్ మరమ్మత్తులు నిమిత్తము సబ్టేషన్ కింద ఉన్న గ్రామాలలో బుధవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్తు వినియోగదారులకు సప్లై నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యుత్ అంతరాయానికి మేము చింతిస్తున్నట్లు అన్నారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరుచున్నాను.





# నెమలిగుండ్ల రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలు

**బ్రహ్మాండంగా నిర్వహించేందుకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు**
**భక్తి పారవశ్యం ఉప్పొంగేలా కోలాటాలు. "పాడుతా తీయగా" భక్తి గీతాలు**
**రక్తికట్టించేలా నాటక ప్రదర్శనలు. -అన్నదాతను మెప్పించేలా బండ పందాలు**
**స్వామి వారి కళ్యాణానికి బెంగళూరు నుంచి పూలు, చెన్నైవారి ఆధ్వర్యంలో తెప్పోత్సవం**
**భక్తుల సౌకర్యార్థం మజ్జిగ, మంచి నీళ్లు, పారిశుద్ధ్యం నిర్వహణపై ప్రత్యేక దృష్టి**



**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 8**

రాచర్ల మండలంలోని జే.పుల్లలచెరువు గ్రామసమీపంలోని నల్లమల కీకారణ్యంలో గుండ్లకమ్మ తీరాన ఎత్తైన కొండపై వెలసిన శ్రీనెమలిగుండ్ల రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 12వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ ఏడాది ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఏటా చైత్రమాసం పౌర్ణమి రోజున వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఈ బ్రహ్మోత్సవాలు ప్రారంభమ వుతాయి. ఆంధ్రప్రదేశ్ నుంచే కాకుండా తెలంగాణ, కర్నాటక రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఈ ఉత్సవాలను తిలకించేం దుకు వస్తుంటారు. 12న శనివారం అంకురార్పణ, ధ్వజారోహణ, శేషవాహనం, హనుమంత వాహనం, 13న ఆదివారం కల్యాణం, గరుడోత్సవం, గజవాహనం, 14న సోమవారం తెప్పోత్సవం, రథోత్సవం నిర్వహించనున్నారు. కల్యాణం తిలకించేందుకు వేలాదిమంది భక్తులు నల్లమల అటవీ ప్రాంతానికి చేరుకొని, రంగనాయకస్వామి కొండ దిగువన ఉన్న నెమలిగుండ్ల నదీ జలపాతంలో స్నానాలు ఆచరించి కల్యాణాన్ని తిలకిస్తారు. ఈ నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగు ఏర్పాట్లు చేస్తున్నారు. బ్రహోత్సవాల నిర్వహణపై ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారు. నెమలిగుండ్ల దేవస్థానం ఆచార వ్యవహారాలకు ఎలాంటి ఆటంకం కలగకుండా బ్రహ్మోత్సవాలు కొండంత బ్రహ్మాండంగా నిర్వహించాలని పోలీసు, ఫారెస్ట్, రెవెన్యూ, ఆర్టీసీ, ప్రభుత్వ యంత్రాంగం, ఆలయ ఇఒ మల్లవరపు నాగయ్య సమీక్షించారు. ఆలయ బ్రహ్మోత్సవాల కమిటీ సభ్యులు, అధికారులు, దాతల సమన్వయంపై పలుమార్లు సమావేశాలు నిర్వహించి పలు సూచనలు సలహాలు తీసుకున్నారు. ఆలయానికి

**రెండు మార్గాలలో చేరేఅవకాశం ఉంది**

నెమలిగుండ్ల రంగనాయకస్వామి బ్రహ్మోత్సవాలను తిలకించడానికి భక్తులు గిద్దలూరు నుంచి రెండు మార్గాల ద్వారా చేరుకోవచ్చు. గిద్దలూరు ఆర్టీసీ అధికారులు ఈ మూడు రోజులపాటు ప్రత్యేకంగా సర్వీసులను నడపనున్నారు. గిద్దలూరు నుంచి వెల్లుపల్లె, మీదగా నెమలిగుండ్ల రంగనాయకస్వామి ఆలయానికి చేరుకోవచ్చు. గిద్దలూరు నుంచి రాచర్ల, అన్నంపల్లె, జె.పుల్లలచెరువు మీదుగా రంగనాయకస్వామి ఆలయానికి చేరుకోవచ్చు. కంభం నుంచి కూడా అధికారులు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసి తురిమెళ్ల మీదుగా నెమలిగుండం వరకు చేరుకోవచ్చు.

**పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు**

బ్రహ్మోత్సవాల నేపథ్యంలో వేసవిని ఎదుర్కొంనేందుకు వచ్చిన భక్తులకు నీళ్లు, మజ్జిగ ప్యాకెట్లను సమృద్ధిగా సరఫరా చేయనున్నారు . ప్రభుత్వ వైద్యసిబ్బందితో వైద్యశిబిరం, భద్రత కోసం గిద్దలూరు సీఐ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. కల్యాణాన్ని తిలకించేందుకు పూర్తిస్థాయిలో టెంట్లు ఏర్పాట్లు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పిస్తున్నారు.







## ఎ పి టి సి ఎ జిల్లా నూతన అధ్యక్షుడు గేరా అజయ్ కుమార్

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 08**

ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ( ఎ పి టి సి ఎ ) నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా ఆర్కిడ్స్ హై స్కూల్ కరస్పాండెంట్ గేరా అజయ్ కుమార్ ఎన్నిక అయినట్లు ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ( ఎ పి టి సి ఎ ) రాష్ట్ర నాయకులు, ఎన్నికల పరిశీలకులు మాంటిస్సోరి ప్రకాష్ బాబు ప్రకటించారు. అసోసియేషన్ రాష్ట్ర నాయకులు, ఎన్నికల పరిశీలకులు మాంటిస్సోరి ప్రకాష్ బాబు మాట్లాడుతూ జిల్లా కార్యవర్గ అధ్యక్షుని ఎన్నికకు ఏప్రిల్ రెండో తేదీ నుండి ఏప్రిల్ ఆరో తేదీ వరకు నామినేషన్ ప్రక్రియ కొనసాగిందని, ఈ నామినేషన్ ప్రక్రియలో ఆర్కిడ్స్ హై స్కూల్ కరస్పాండెంట్ గేరా అజయ్ కుమార్ ప్రకాశం జిల్లా నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. నూతన అధ్యక్షుడు గా ఎన్నికైన గేరా అజయ్ కుమార్ కు రాష్ట్ర ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ తరపున ప్రకాష్ బాబు అభినందనలు తెలియజేశారు. త్వరలోనే నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరుగుతుందని ఈయన తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఐపిపి కృష్ణ సాయి హై స్కూల్ కరస్పాండెంట్ పిడుగు జాలిరెడ్డి అధ్యక్షత వహించగా, పూర్వ జిల్లా అధ్యక్షులు ఆంధ్ర హై స్కూల్ కరస్పాండెంట్ బి శ్రీనివాసరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ప్రకాశం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన గేరా అజయ్ కుమార్ ను జిల్లాలోని పాఠశాలల కరస్పాండెంట్లు, డైరెక్టర్లు , ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేసారు.




## మార్క్ లిస్ట్ పోయినది

బానవత్ దుర్గ బాయ్
(Banavath Durga Bai)
S/O హరి సింగ్ నాయక్
R/O పుల్లలచెరువు (గ్రామం)
పుల్లలచెరువు (మం)
ప్రకాశం జిల్లా. నా యొక్క ఇంటర్మీడియట్ మార్క్ లిస్ట్, పాస్ అవుట్ మార్చి 19 సం హాల్ టికెట్ నెం1914140821 ముటుకుల నుంచి పుల్లలచెరువు వెళుతుండగా మార్గం మధ్యలో పోయినది.దొరికిన వారు ఈ క్రింది నెంబర్ కు తెలియజేయగలరు.

**9392302050**

# పిజిఆర్ఎస్ పరిష్కారంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి

## - జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో సిసిఎల్ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి






**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 08**

రీసర్వే సమస్యలు, సిటిజన్స్ సర్వీసెస్, పిజిఆర్ఎస్ పరిష్కారంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సిసిఎల్ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి పేర్కొన్నారు. విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి మంగళవారం రెవెన్యూ సదస్సుల పిజిఆర్ఎస్, రీసర్వే, ఐవిఆర్ఎస్ ఫీడ్ బ్యాక్, వాటర్ ట్యాక్స్ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిసిఎల్ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ, జిల్లాల్లో రీసర్వే ప్రక్రియ పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. పిజిఆర్ఎస్ దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏలోపు వెళ్లకుండా గడువులోపు నాణ్యతగా పరిష్కరించాలని ఆదేశించారు. మూడవ కలెక్టర్ల సమావేశంలో రెవెన్యూ సమస్యలు బాగా పరిష్కారం అవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారని, అందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలన్నారు. రీసర్వే సమస్యలు, సిటిజన్స్ సర్వీసెస్, పిజిఆర్ఎస్ పరిష్కారంపై దృష్టి పెట్టడం అత్యంత ముఖ్యమైనదని, ఆయా దరఖాస్తులను, సమస్యలను పెండింగ్ లేకుండా సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. గ్రామా స్థాయిలో వాటర్ ట్యాక్స్ వసూలు పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఒంగోలు కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ భాషా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపిజిఈఏ జిల్లా మహిళా విభాగం జిల్లా చైర్మన్‌గా డాక్టర్ కాట్రగడ్డ రజిత మానస

**- నూతన కార్యవర్గానికి జిల్లా అధ్యక్షులు చిన్నప రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి అభినందనలు**



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 08**

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నప రెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా మహిళా విభాగం ఏర్పాటు చేశారు. మంగళవారం మహిళా విభాగం జిల్లా చైర్మన్ గా డాక్టర్ కాట్రగడ్డ రజిత మానస,జిల్లా కన్వీనర గా వనజ జిల్లా ట్రెజరర్ గా ప్రసన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. కో-చైర్మన్లు గా శ్రీదేవి, గౌరీ ,అనుపమ, గురుదేవి, సునీత. కో కన్వీనర్లుగా సుజాత, నాగమణి, త్రివేణి, ప్రసన్న ,జి. సుజాత, ప్రతిమ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం చైర్మన్ రజత మానస మాట్లాడుతూ జిల్లాలో వివిధ శాఖలలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటికి తగు పరిష్కారం చూపడానికి తమవంతు కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వరకుమార్ , ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షులు మోటార్ శ్రీనివాసరావు, ఒంగోలు తాలూకా అధ్యక్షులు సురేష్ బాబు, గోపి కృష్ణ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు వడదెబ్బ భారిన పడకుండా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించండి

**సిబ్బందికి సూచించిన డాక్టర్ సాయి ప్రియాంక.**

**అంగన్వాడీలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఉంచాలని సూచన.**






**గుడ్లూరు, పెన్ పవర్, ఏప్రిల్ 08:**

స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశా కార్యకర్తల సమావేశం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎల్.సాయి ప్రియాంక ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి ప్రియాంక మాట్లాడుతూ ఈ వేసవికాలంలో మండలంలోని అన్ని గ్రామాల్లో వడదెబ్బ తగలకుండా ముందస్తుగా ప్రజలకు అవగాహన సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా అంగన్వాడి కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. అదేవిధంగా ఉదయం మరియు సాయంత్రం వేళలలో మాత్రమే బయటకు వెళ్లాలని, అత్యవసరమైతేనే మధ్యాహ్నం వేళల్లో బయటకు వెళ్లేలా ప్రజలకు ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని కోరారు. ప్రతీ బుధ, శనివారాల్లో గర్భవతులకు, చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం ఉదయం పూట మాత్రమే నిర్వహించాలని, ఎండలు తగ్గే వరకు ఇదే విధానాన్ని పాటించాలని వైద్యాధికారిని సూచించారు. తదనంతరం అలాగే అన్ని ఆరోగ్య కార్యక్రమముల గురించి రివ్యూ నిర్వహించి, సిబ్బందికి పలుసూచనలు ఆమె చేశారు. ఈ కార్యక్రమంలో సీ.హెచ్.ఓ భాస్కరరావు, హెచ్.ఈ.ఓ ఆరిఫ్, పీ.హెచ్.ఎన్ వరలక్ష్మి, ఆశా కార్యకర్తలు, సూపర్వైజర్ లు, ఎం.ఎల్.హెచ్.పీలు, ఏ.ఎన్.ఎం లు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం మహాదానం..

**రక్తదానం చేయండి- ప్రాణదాతలుగా మారండి.**

**49 పర్యాయాలు రక్తదానం చేసిన మేమున్నాం సేవా సమితి అధ్యక్షులు చల్లా అశోక్ రెడ్డి.**

**తనతో పాటు తను స్థాపించిన సేవా సమితి సభ్యులతో రక్తదానం చేయిస్తూ వందలాది మంది రోగుల ప్రాణాలు కాపాడుతున్న చల్లా అశోక్ రెడ్డి.**

**సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆస్పత్రిలో రక్తహీనతతో ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళకు రక్తం అందించి ఆమె ప్రాణాలు నిలబెట్టిన ప్రాణదాత చల్లా అశోక రెడ్డి.**



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 8.**

కొమరోలు మండలం నల్లగుంట్ల గ్రామానికి చెందిన చల్లా అశోక్ రెడ్డి ఇప్పటివరకు 49 పర్యాయాలు రక్తదానం చేసి రక్తదాతగా ప్రాణదాతగా పేరు ప్రఖ్యాతులు పొందుతున్నారు. అన్నదానంతో వ్యక్తికి ఒక పూట ఆకలి తీరుతుంది. వస్త్ర దానంతో కొంతకాలం పాటు ఆ వ్యక్తికి తన శరీరాన్ని కప్పి ఉంచుకోవచ్చు. డబ్బు దానంతో పేదరికంలో ఉన్న వ్యక్తి ఆర్థిక ఇబ్బందులను కొంతవరకు తీర్చవచ్చు. అయితే రక్తదానం చేయడం వలన రోగుల ప్రాణాలను కాపాడి నిలబెట్టవచ్చు అని గట్టిగా నమ్మిన వ్యక్తి చల్లా అశోక్ రెడ్డి .గిద్దలూరు నియోజకవర్గం స్థాయిలో రక్తం అవసరం ఉన్నవారికి మొదట గుర్తు వచ్చేది చల్లా అశోక్ రెడ్డి . ఎవరు, ఎప్పుడు, ఏ ఆసుపత్రిలో రక్తహీనత తో బాధపడుతూ, ప్రాణాపాయ స్థితిలో ఉన్నారనే సమాచారం అందిన వెంటనే క్షణం ఆలస్యం చేయకుండా రెక్కలు కట్టుకొని ఆ ఆసుపత్రికి చేరి తన రక్తాన్ని దానంగా ఇవ్వడం చల్లా అశోక్ రెడ్డి కి హాబీగా మారింది .తన ఓ పాజిటివ్ రక్తాన్ని ఇప్పటివరకు 49 పర్యాయాలు రోగులకు అందించి వారి ప్రాణాలను నిలబెట్టిన గొప్ప రక్తదాత ప్రాణదాత చల్లా అశోక రెడ్డి అని చెప్పటంలో అతిశయోక్తి ఉండదు. ఒక పర్యాయం రక్తదానం చేయమంటే అనేక అనుమానాలను, సందేహాలను, భయాందోళన వ్యక్తం చేస్తూ వెనుకడుగు వేస్తున్న నేటి రోజులలో ఒకటి ,రెండు, మూడు కాదు, ఏకంగా 49 పర్యాయాలు రక్తదానం చేసిన చల్లా అశోక్ రెడ్డి అభినందనీయులు. అశోక్ రెడ్డి చిన్నతనం నుంచే పేదలు, నిరుపేదలు, అభాగ్యులు ,సహాయం కోసం ఎదురు చూసేవారంటే ఆయనకు ఎంతో ప్రేమ, అభిమానం. అలాంటి వారికి సహాయం చేయడంలోనే నిజమైన తృప్తి ఆనందం ఉన్నదని విశ్వసించే గొప్ప మనసున్న మానవతావాది చల్లా అశోక్ రెడ్డి. మానవసేవయే మాధవసేవ అనే మదర్ తెరిసా సూక్తిని పాటిస్తూ తన వంతుగా సమాజానికి సేవలు అందించాలని నిశ్చయించుకున్న అశోక్ రెడ్డి గత దశాబ్ద కాలం క్రితం మేమున్నాం సేవాసమితిని స్థాపించారు .తన అత్యంత విశ్వాసపాత్రులైన, సమాజ సేవ పట్ల ఆసక్తి ఉన్న తన మిత్రులను సేవాసమితిలో సభ్యులుగా చేర్చుకున్నారు. అప్పటినుంచి చల్లా అశోక్ రెడ్డి రక్తహీనతతో, ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు తాను రక్తాన్ని దానం చేయడమే కాకుండా అవసరాన్ని బట్టి తన సేవా సమితి సభ్యులతో కూడా రక్తదానం చేయిస్తూ ఎందరో అభాగ్యుల ప్రాణాలను కాపాడి ప్రాణదాతగా పేరు ప్రఖ్యాతులు పొందుతున్నారు. ఎక్కడ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన మేమున్నామంటూ ముందు వరుసలో నిలబడి తమ రక్తాన్ని డొనేట్ చేస్తూ అన్ని వర్గాల ప్రజలు, అధికారులు,ప్రజా ప్రతినిధులు, ప్రజల నుంచి ప్రశంసలు, అభినందనలు పొందుతున్నారు. ప్రశంసలకు పొంగిపోకుండా విమర్శలకు కుంగిపోకుండా తన లక్ష్యాన్ని గమ్యం చేర్చాలని ప్రధాన ఆశయంగా ముందుకు సాగుతున్న చల్ల అశోక్ రెడ్డికి హ్యాట్సాఫ్. ఇటీవల సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆస్పత్రిలో ఒక మహిళా రోగి రక్తహీనతతో బాధపడుతున్నదని ఆమెకు ఆపరేషన్ చేసేందుకు ఓ పాజిటివ్ రక్తం అవసరమని ఆస్పత్రి వర్గాలు వాట్సప్ గ్రూపులలో ప్రసారం చేశాయి .ఆ సమాచారం అందుకున్న అశోక్ రెడ్డి క్షణం ఆలస్యం చేయకుండా సికింద్రాబాద్ లోని కిమ్స్ ఆస్పత్రికి వెళ్లి తన ఓ పాజిటివ్ రక్తకణాలను ఇచ్చారు. దీనితో రోగి ,రోగి కుటుంబ సభ్యులు,ఆసుపత్రి వైద్యులు తదితరులు చల్ల అశోక రెడ్డిని అభినందించి ధన్యవాదాలు తెలిపారు . రక్తదానం చేయండి- ప్రాణదాతలు కండి అనేది చల్లా అశోక్ రెడ్డి ప్రధాన నినాదం. ఆ నినాదానికి ప్రభావితులైన అనేకమంది యువకులు తమ రక్తాన్ని దానంగా చేస్తూ ప్రాణదాతలుగా మారుతున్నారు. రక్తదానం చేయటం వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు ,అనర్థాలు సంభవించవని, రక్త దానం చేయడం వలన ఆరోగ్యం మరింతగా మెరుగు పడుతుందని అంతేకాక రోగుల విలువైన ప్రాణాలు కాపాడి ప్రాణదాతగా నిలిచిపోవలసిందిగా చల్లా అశోక్ రెడ్డి యువతకు పిలుపునిస్తున్నారు. అత్యవసర పరిస్థితులలో రక్తం అవసరం ఉన్నవారు 99599 54610 నెంబర్ కు ఫోన్ చేయవలసిందిగా అశోక్ రెడ్డి కోరుతున్నారు.


# అల్లినగరం లోని ఇండ్లపై సంచరిస్తున్న కొండముచ్చు

**భయాందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు -ఆహార పానీయాలు అందించేందుకు ప్రయత్నిస్తున్న ప్రజలు.**

**సమీప అడవులలో నుంచి దాహార్తి తీర్చుకునేందుకు వచ్చి ఉంటుందని భావిస్తున్న ప్రజలు.**

**ఆకులు అలుములు తింటూ చెట్లపై ఇళ్లపై సంచరిస్తున్న కొండముచ్చు.**

**అటవీ శాఖ అధికారులు కొండముచ్చును పట్టుకొని అడవి తరలించాలని కోరుతున్న ప్రజలు.**



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 8**

పెద్ద సైజులో ఉన్న కొండముచ్చు ఒకటి అల్లినగరంలోని ఇళ్లపై సంచరిస్తూ ప్రజలను భయాందోళన గురి చేస్తున్నది. మంగళవారం మధ్యాహ్నం ఒక కొండముచ్చు అల్లినగరం గ్రామంలోనికి ప్రవేశించింది .అది గోల్కొండ వారిళ్లపై ,పరిసర వీధిలోని చెట్లపై సంచరిస్తున్నది. తరచుగా కోతులను చూసిన ప్రజలు అరుదుగా కనిపించిన కొండముచ్చును చూసేందుకు ఆ గ్రామ ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. కొండముచ్చుకు ఆహార పదార్థాలు అందించే ప్రయత్నం చేసినప్పటికీ అది మిద్దెలు చెట్లు దిగి కిందికి రావటం లేదు .అయితే మిద్దెల భాగంలో చిన్నపాటి పాత్రలలో నీటి నిల్వ ఉంచి కొండముచ్చు దాహార్తిని తీరుస్తున్నారు .కొండముచ్చు కేవలం ఆకులు అలుములు మాత్రమే తింటూ ప్రజలు పెట్టిన నీటిని తాగుతున్నది. సమీప అడవులలో ఉంటున్న కొండముచ్చులలో ఒకటి దాహార్తి తీర్చుకునేందుకు అడవులలో నీరు లభించక ఓవటంతో దాహార్తి తీర్చుకునేందుకు గ్రామంలోకి వచ్చి ఉంటుందని ప్రజల భావిస్తున్నారు. పెద్ద సైజులో నల్లని ముఖంతో భయంకరంగా కనిపిస్తున్న కొండముచ్చు చిన్నారులకు ఎలాంటి అపకారం చేస్తుందోనని ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. కొండముచ్చును గ్రామం నుంచి పారద్రోలేందుకు ప్రజలు ప్రయత్నిస్తున్నప్పటికీ, అది ప్రతిఘటిస్తూ చెట్లపై భాగాలలో సంచరిస్తున్నది. అటవీ శాఖ అధికారులు కొండముచ్చును పట్టుకొని అడవుల్లోని తీసుకెళ్లి వదలాలని ఆ గ్రామస్తులు కోరుతున్నారు.

## పేదవాని ఆకలి దప్పికలు తీర్చడం అందరి బాధ్యత



**ఆర్ సి ఇన్ చార్జి యర్రగొండపాలెం పెన్ పవర్ ఏఫ్రియల్ 8**

సమాజంలో జీవిస్తున్నా అన్నార్తుల ,అభాగ్యుల ఆకలి దప్పికలు తీర్చడం అందరి బాధ్యత అని,మన జీవన ప్రయాణంలో మనతొటివారికి మానవతదృక్పధంతో ఆదుకోవాలని ప్రభుత్వహైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కే,రమదేవి అన్నారు.మంగళవారం స్దానిక సన్ జో మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో అన్నధాన కార్యక్రమం నిర్వహించారు. అన్నపూర్ణాదేవిగా, త్రి శక్తి స్వరూపిణిగా, అనసూయమాతగా అవతరించిన జిల్లెల్ల మూడి మాతృశ్రీ పాఠశాల కళాశాల పూర్వ విద్యార్థిని అయిన కే రమాదేవి ఆశ్రమాన్ని సందర్శించి దివ్యాంగులతో ముచ్చటించారు. పేదవాని ఆకలిని తీర్చడంలో అందరు కృషి చేయాలని,వివిధ ఆడంభర కార్యక్రమాలకు,పుట్టినరోజుల ఫంక్షన్లకు పెట్టే దుబార ఖర్చులు మానుకుని పేదలకోసం పాటుపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ పెద్దలు, జూనియర్ అసిస్టెంట్ బి.చిరంజీవి శ్రీరాం, కంప్యూటర్ మాష్టారు జెఫన్యా, డేటా ఆపరేటర్ డేవిడ్ రాజు మొదలగువారు పాల్గొన్నారు.

# యధావిధిగా ఎన్టీఆర్ వైద్యసేవలు

- ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా సమన్వయకర్త డా.హేమంత్ కుమార్




క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 08

ప్రకాశం జిల్లా ఎన్టీఆర్ వైద్యసేవ నెట్వర్క్ హాస్పిటల్స్లో వైద్యసేవలు యధావిధిగా కొనసాగుతున్నాయని ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా సమన్వయకర్త డా.హేమంత్ కుమార్ తెలిపారు. కొన్ని మీడియా, పత్రికా, సోషల్ మీడియాలలో గడచిన 24 గంటలలో వచ్చిన కథనాలు చూసి లేదా ఎవరైనా తెలిసిన వ్యక్తుల ద్వారా ఎన్టీఆర్ వైద్యసేవ గురించిన అవాస్తవిక సమాచారాన్ని విని ప్రజలు అధైర్య పడాల్సిన పని లేదన్నారు. స్వయానా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ముగిసిన ఆంధ్రప్రదేశ్ స్పెషలిటీ హాస్పిటల్స్ అసోసియేషన్ (ఆషా) భేటీలో పెండింగ్ బిల్లుల చెల్లింపును గురించి హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. కావున ప్రకాశం జిల్లా ప్రజలందరూ వారి అవసరాన్ని బట్టి యధావిధిగా ఎన్టీఆర్ వైద్యసేవలు ప్రైవేట్ నెట్వర్క్ హాస్పిటల్స్ లో ఉచితంగా పొందవచ్చని స్పష్టం చేశారు.ప్రజలు ఎవరైనా ఎన్టీఆర్ వైద్యసేవలు పొందటంలో ఇబ్బంది పడుతుంటే వెంటనే ఆ హాస్పిటల్ వైద్యమిత్ర ,టీం లీడర్ లేదా జిల్లా సమన్వయకర్తలకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చని డా.హేమంత్ కుమార్ సూచించారు.

## డాక్టర్ గీతను కలసిన దేశం పార్టీ నాయకులు వెంకటరమణ

**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 8**

స్థానిక ప్రముఖ మహిళా డాక్టర్ స్వర్ణ గీతను మంగళవారం నాడు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కే బాల వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు డాక్టర్ గీత ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యురాలిగా నియమితులయ్యారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని డాక్టర్ గీతను కలసిన వెంకటరమణ ముందుగా శాలువాతో గీతను సత్కరించి తన శుభాకాంక్షలు తెలియజేశారు.



### చిక్కుడు విత్తనాలు కొనుగోలు సమయంలోనే

## రైతులు జాగ్రత్తలు పాటించాలి

**వై.విజయ భాస్కర్ రెడ్డి**





**గిద్దలూరు పెన్ పవర్ ఏప్రిల్ 8**

ప్రస్తుతం చిక్కుడు పంట సాగు చేయడానికి రైతులందరూ సన్నద్ధమవుతున్నారు . రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడే తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని గిద్దలూరు మండల వ్యవసాయాధికారి యేరువా విజయ భాస్కర్ రెడ్డి రైతులకు పలు సూచనలు చేసారు. లైసెన్సు పొందిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలనీ, కొనుగోలు సమయంలో రైతులు విక్రయదారుని వద్ద బిల్లులు తప్పనిసరిగా పొందాలని తెలిపారు. ఒకవేళ మొలక శాతం తక్కువగా వచ్చినప్పుడు గానీ, పూత దశలో పూత రాకపోయినా, కాయలు సరిగా రాకపోయినా సంబంధిత డీలర్(విక్రయదారుడు) మీద చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు రైతులు తప్పనిసరిగా లైసెన్సు పొందిన డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేసి తగిన రసీదు పొందాలని, ఎక్కడైనా రసీదులు ఇవ్వని ఎడల తమ దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయాధికారి భాస్కర్ రెడ్డి తెలిపారు.

## పిజిఆర్ఎస్ వినతులు పరిష్కరించాలి

### – జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 08**

పిజిఆర్ఎస్ వినతులు పెండింగ్ లేకుండా చూడాలని, అర్జీదారులు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందేవిధంగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ నుంచి జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లు, ఆర్ఎస్‌డిటిలు, మండల సర్వేయర్లతో వీడియో కాన్ఫరెన్స్ కాన్ఫరెన్స్ నిర్వహించి రీ సర్వే, నీటిపన్ను, పిజిఆర్ఎస్ గ్రీవెన్స్, 22ఏ పెండింగ్ ధరఖాస్తులు, రెవెన్యూ సదస్సులు, తదితర అంశాలపై మండలాల వారీగా తహశీల్దార్లతో సమీక్షించారు. పిజిఆర్ఎస్ వినతులు పెండింగ్ లేకుండా చూడాలని, అర్జీదారులు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందేవిధంగా పరిష్కరించాలని చెప్పారు. రెగ్యులరైజేషన్ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే ప్రక్రియను తప్పులు దొర్లకుండా, పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.నీటి పన్ను వసూళ్లపై దృష్టి సారించాలని రెవెన్యూ అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

### కళాకారులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు కుటుంబ సభ్యులు







**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 8**

శ్రీరామనవమి పండుగ సందర్భంగా శీలంవారిపల్లి గ్రామంలో శ్రీ కోదండరామస్వామి దేవస్థానం దగ్గర సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా కదిరి వెంకట నరసయ్య లక్ష్మమ్మ జూనియర్ కాలేజీ ప్లస్ టు డెవలప్మెంట్ చైర్మన్ ఇరగని చలపతిరావు మరియు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కూచిపూడి అకాడమీ బృందంచే కూచిపూడి నాట్య నృత్య ప్రదర్శన సాంస్కృతిక కార్యక్రమంను నిర్వహించారు. కూచిపూడి నృత్య ప్రదర్శన ను వీక్షించిన కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు కుటుంబ సభ్యులు కళాకారులను అభినందించారు. రమణీయం కూచిపూడి నాట్యం, చిన్నారుల నృత్యం అత్యంత రస రమ్య మధురముగా సాగిన కూచిపూడి నృత్య ప్రదర్శన ప్రేక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో కూచిపూడి నృత్యం అభినయం వారి హావాభావాలు ప్రేక్షకులను కనువిందు చేశాయి. వారి కళా పోషన అద్భుతం తిలకించేలా ప్రేక్షకులను కనువిందు చేశాయి ముఖ్యంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ కూచిపూడి నృత్యం నటన అద్భుతంగా చేసిన కళాకారులను మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు అభినందించారు. ఇటువంటి అద్భుతమైన కూచిపూడి నృత్యం ఏర్పాటుచేసిన ఇరగని చలపతిరావు మరియు కుటుంబ సభ్యులను అభినందించారు ఈ కార్యక్రమంలో కనిగిరి మాజీ శాసనసభ్యులు కదిరి బాబురావు, కదిరి ప్రకాశరావు, కదిరి పార్థసారథి, కదిరి నరసింహ, ఇరగని చలపతిరావు, తీకెనం బాబురావు, వాకా ఆదినారాయణ,మునగల వెంకట నారాయణ, ఎం కాశిరెడ్డి, పిడుగు హరి నారాయణ, మునగల సుధాకర్ రెడ్డి, శీలం మాధవరెడ్డి, కొట్టే శ్రీనివాసులు మరియు గ్రామస్తులు, దేవస్థాన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో విధులు నిర్వహించండి

### -ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చండి.

### ఎడమ కళ్ళు లోని గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసిన ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి, ఈ ఓ పి ఆర్ డి బ్రహ్మయ్య.



**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 8.**

గ్రామ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటిస్తూ తమ విధులను అంకితభావంతో చిత్తశుద్ధి అమలు చేస్తూ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు సేవలు అందించాలని కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి కోరారు. మంగళవారం ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి పిఒపిఆర్ డి బ్రహ్మయ్య కొమరోలు మండలంలోని ఎడమకల్లు లో గల గ్రామ సచివాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి రికార్డులు తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు .ఆ సందర్భంగా వారు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు సలహాలు ఇచ్చారు .ఆ సందర్భంగా ఎంపీడీవో మస్తాన్వలి మాట్లాడుతూ.సిబ్బంది సమయపాలన పాటించాలని ,విధులను చిత్తశుద్ధి అంకిత భావంతో నిర్వర్తించాలని, కోరారు .గ్రామ సచివాలయానికి వివిధ అవసరాల పై వస్తున్న ప్రజలతో సఖ్యతగా వ్యవహరిస్తూ వారి సమస్యలను ఓపికగా విని వాటి పరిష్కారానికి తమ వంతుగా కృషి చేస్తూ ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని కోరారు. గ్రామ సచివాలయానికి వస్తున్న ప్రజల సౌకర్యార్థం తాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలని, అలాగే గ్రామంలో కూడా పరిసరాల పరిశుభ్రతకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటి పన్ను వసూళ్లను సమర్థవంతంగా నిర్వహిస్తూ, గ్రామ సచివాలయంలో నిధులు సమృద్ధిగా ఉంటేనే గ్రామాలలో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయటం సాధ్యమవుతుందనే వాస్తవాన్ని ప్రజలకు వివరించి వారిని చైతన్యవంతులు చేయాలని ఆయన కోరారు .ప్రభుత్వం నిర్దేశించిన అన్ని రకాల సర్వేలను సకాలంలో సమర్థవంతంగా పూర్తి చేయాలన్నారు. గ్రామ సచివాలయ కార్యదర్శి తన విధులను రికార్డులను సక్రమంగా నిర్వర్తించాలని ,అంతేకాక తోటి ఉద్యోగుల పనితీరు పై పర్యవేక్షణ చేస్తూ ఉండాలని సూచించారు. ఏవైనా సిబ్బంది పనితీరుకు మించి న సమస్యలు ఉత్పన్నమైతే తమ దృష్టికి తెచ్చి వాటి పరిష్కారానికి సహకరించాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమంలో ఎడమ కళ్ళు గ్రామ సచివాలయ కార్యదర్శి జానకిరామ్, ముక్తాపురం కార్యదర్శి రవీంద్రారెడ్డి తోపాటు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా మూసి ఆంజనేయ స్వామి తిరునాళ్లు

### పోటా పోటీగా తెలుగుదేశం, వైకాపా విద్యుత్ ప్రభలు

### తిరునాళ్లకు పోటెత్తిన ప్రజలు







**పొదిలి, పెన్ పవర్, ఏప్రిల్ 8**

మండలంలోని కుంచేపల్లి గ్రామం వద్ద గల మూసీ నది ఒడ్డున వేంచేసి ఉన్న ఆంజనేయ స్వామి దేవస్థానం తిరునాళ్లు సోమవారం రాత్రి వైభవంగా జరిగాయి ఈ సందర్భంగా కుంచేపల్లి పంచాయితీ సర్పంచ్ తనయుడు రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి వరి కుంట్ల అనిల్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీకి చెందిన విద్యుత్ ప్రభ ఏర్పాటు చేశారు అదేవిధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుంచేపల్లి ఆధ్వర్యంలో విద్యుత్ ప్రభను ఏర్పాటు చేయడం జరిగింది పోటాపోటీగా సాగిన విద్యుత్ ప్రభలపై సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలు, భక్తులకు ఎంతగానో అలరించాయి తెలుగుదేశం పార్టీకి చెందిన విద్యుత్ ప్రభ వద్దకు దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ చార్జీ గొట్టిపాటి లక్ష్మి దంపతులను వరికుంట్ల అనిల్ శాలువాతో సత్కరించి, సాదరంగా ఆహ్వానించారు అలాగే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన విద్యుత్ ప్రభ వద్దకు దర్శి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గ వైకాపా ఇన్చార్జి అన్నా రాంబాబు లు రాగానే వైకాపా నాయకులు పి సుభాష్ చంద్రబోస్ రెడ్డి, రాష్ట్ర వైకాపా నాయకులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి తదితరులు వారిని సాదరంగా విద్యుత్ ప్రభ పైకి ఆహ్వానించారు ముందుగా రెండు పార్టీలకు చెందిన నాయకులు దేవస్థానానికి వెళ్లి ఆంజనేయ స్వామిని దర్శించుకుని, మొక్కులు తీర్చుకున్నారు తిరునాళ్ల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా బస్టాండ్ సెంటర్లో నిరసన




**చంద్రశేఖర పురం,పెన్ పవర్ ఏప్రిల్ 8**

మోడీ నేతృత్వంలోని బిజెపి కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలపై భారాలు మోపుతూ దోపిడీ చేస్తున్నారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఊసా వెంకటేశ్వర్లు ఆరోపించారు. గ్యాస్ ధరను పెంచడాన్ని వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గినప్పటికీ మోడీ ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి ప్రజలను దోపిడీ చేస్తున్నారన్నారు. పేద ప్రజలను దోపిడీ చేసి కార్పొరేట్ శక్తులకు పంచి పెడుతున్నారని దీనిని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు. మోడీ ప్రభుత్వం చేపట్టే కార్పొరేట్ విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ చేసే పోరాటాలకు ప్రజలు మద్దతు తెలపాలని, దేశ సంపద లూటీ కాకుండా కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సన్నపురెడ్డి తిరుపతిరెడ్డి, మండల కార్యదర్శి ఊసా రాజ్యలక్ష్మి, గుర్రం లక్ష్మయ్య, పొదిలి నరసింహులు, జిలకర వెంకటనారాయణ, సూరిపోగు రమేష్, బత్తుల వెంకటయ్య, పోలా తిరుపతమ్మ పాల్గొన్నారు.

## కుమారుని గ్రాడ్యుయేషన్ వేడుకలో పాల్గొన్న గంగసాని హుస్సేన్ రెడ్డి, ఎంపీపీ గంగసాని లక్ష్మీ



**పామూరు, పెన్ పవర్,ఏప్రిల్8.**

వైసీపీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి, ఎంపీపీ గంగసాని లక్ష్మీ ల పెద్ద కుమారుడు గంగసాని రితేష్ రెడ్డి కర్ణాటక రాష్ట్రం బెంగుళూరు లోని వైదేహి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ %ఇ% రీసెర్చ్ సెంటర్ నందు ఎంబీబీఎస్ పూర్తయిన సందర్భంగా గ్రాడ్యుయేట్ పట్టాను పొందారు. డాక్టర్. రితేష్ రెడ్డి గ్రాడ్యుయేషన్ డే వేడుకలో పాల్గొని తమ కుమారుడు గంగసాని రితేష్ రెడ్డి కి వారు అభినందనలు తెలిపారు.

# తెలుగుదేశానికి అండదండగా ఉన్న దొనకొండను మర్చిపోను డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ







**దొనకొండలో ఏప్రిల్ 8 పెన్ పవర్**

మండల కేంద్రంలో జరిగిన తెలుగుదేశం పార్టీ మండల స్థాయి విస్తృతస్థాయి సమావేశంలో దరిశి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మీ గారు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడారు డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ... కార్యకర్తల బలమే నా బలగం, కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదు కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటాను నీ యొక్క త్యాగాన్ని నేను మర్చిపోను. ముఖ్యంగా దొనకొండ మండల ప్రజలు నాకెంతో అండగా నిలిచారు గడిచిన ఎన్నికల్లో నేను ఎన్నికలకు ముందు వచ్చిన మీ కుటుంబ బిడ్డగా మీ ఆడబిడ్డగా మీ తోబుట్టువుగా ఎప్పుడూ లేని విధంగా అత్యంత మెజారిటీని ఇచ్చి నాకు బలాన్ని చేకూర్చారు. మీ ఆదరాభిమానాన్ని నేను మర్చిపోను.. మీకు నేను ఎప్పుడూ అండగా ఉంటాను. నాకు లోకేష్ అన్న స్ఫూర్తి ఓడిన చోటే గెలిచి చూపించాలని ప్రజల హృదయాలను గెలిచిన చోటే గెలుపు గెలుచుకోవాలని పట్టుదలతో ముందుకు వెళుతున్నాను. మీరు చూస్తున్నారు నేను దర్శికి వచ్చి ఏడాది అయింది మన కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు అయింది నిరంతరం ప్రజల మధ్య ఉంటున్నాను. మీరు పిలిస్తే వస్తున్నాను మీకు ఆపద వస్తే పలుకుతున్నాను అందుకే దొనకొండ అభివృద్ధి బాధ్యత నేను తీసుకున్నాను. దొనకొండను అభివృద్ధి ప్రాంతంగా మార్చేందుకు కట్టుబడి పని చేస్తాను. వలసలను నివారిస్తాను, ఉపాధి అవకాశాలు పెంచేందుకు కృషి చేస్తాను. అందులో భాగంగానే సోలార్ పార్కు ఈ ప్రాంతానికి త్యాగలిగాం. ఈ సందర్భంగా మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారికి, విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు ఈ సమావేశం ద్వారా తెలియజేస్తున్నాను. అదేవిధంగా రోడ్ల అభివృద్ధికి 15 కోట్లు నిధులు కేటాయించుకోగలిగాం ఎస్సీ, ఎస్టీ పల్లెల రోడ్లకు మరో ఐదు కోట్లు కేటాయించుకోగలిగాం అదేవిధంగా ప్రధాన రహదారులు అభివృద్ధికి నిధులు మంజూరయ్యాయి ఇలా దర్శిని అభివృద్ధి ప్రాంతంగా తీర్చిదిద్దుతానని మీ అందరి సహకారాన్ని కోరుతూ కార్యకర్తలకు అండగా ఉంటానని తెలియజేస్తున్నాను. అందరికీ ఒక్కరోజులో అవకాశాలు లేకపోయినా పార్టీలో పనిచేసిన ప్రతి ఒక్కరిని గుర్తించి వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ గారు మాట్లాడుతూ మన ప్రభుత్వ పథకాలు ప్రజలకు దరి చేర్చే వారదులుగా పార్టీ కార్యకర్తలు నిలబడాలని కోరారు. కె.ఎస్.ఎస్. సభ్యులుగా ప్రతి ఒక్కరు నాతోసహా భాగస్వామిలైనప్పుడే వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ పార్టీ ప్రతిష్టతకు పాటుపడాలని కోరారు. మన ప్రభుత్వం చేపట్టే పథకాలను ప్రజలకు వివరించాలని లలిత్ సాగర్ గారు ఈసందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు మోడీ వెంకటేశ్వర్లు, మండల జడ్పిటిసి లు, మాజీ జడ్పిటిసి రమణ యాదవ్, నూనె విజయ కుమారి, మండల వైస్ చైర్మన్ వడ్లమూడి వెంకటేశ్వర్లు, కందుల నారపురెడ్డి, చంచయ్య, మండల ఐ. టిడిపి కన్వీనర్ వై కె. చౌదరి మరియు వివిద హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ అధ్యక్షులు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పొదిలిలో భూములు పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్






**పొదిలి పెన్ పవర్, ఏప్రిల్ 8**

పొదిలిలో మంగళవారం నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ భూములను పరిశీలించారు. నడికుడి, వెంకటగిరి, రైల్వే లైన్ లో గల 1059, 1067 తదితర సర్వే నెంబర్లలోని భూములను జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ పరిశీలించారు. ఆయా భూములపై హైకోర్టులో వ్యాజ్యం నడుస్తున్నందున, రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ ఆయా భూములను పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ వెంట కనిగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి, మండల ఇన్చార్జి తహసిల్దార్ సురేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువ పారిశ్రామికవేత్తల అడ్డా గా టీ హబ్ - టీ హబ్ ను సందర్శించిన ఎమ్మెల్యే ఏలూరి

### - స్టార్టప్ కార్యకలాపాలపై చర్చించిన ఎమ్మెల్యే







**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ ఏప్రిల్ 08**

దేశంలోనే అతిపెద్ద స్టార్టప్ ఇంక్యుబేటర్ టీ హబ్, యువ పారిశ్రామికవేత్తల అడ్డాగా ఉందని ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాదులోని అత్యున్నత ప్రమాణాలతో, అధునాతన సౌకర్యాలతో ఉన్న టీ హబ్ ను ఆయన సందర్శించారు. దేశంలోనే అతిపెద్ద స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు టీ హబ్ వేదికగా నిలిచిందన్నారు. యువ పారిశ్రామిక రాముతో కలిసి ఎమ్మెల్యే ఏలూరి టీ హబ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా స్టార్టప్ కార్యకలాపాలపై యువ పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులతో చర్చించారు. టెక్నాలజీ స్టార్టప్ ఇంక్యుబేటర్‌గా ఉన్న టీ హబ్ సరికొత్త టెక్నాలజీలను స్టార్టప్‌లకు ఉపయోగపడుతుందన్నారు. నూతన స్టార్టప్‌లకు టీ హబ్ ఒక వేదికగా నిలుస్తుందన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి

## మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు







**చంద్రశేఖరపురం, పెన్ పవర్ ఏప్రిల్ 8**

క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర ధారుడ్యానికి ఎంతో దోహద పడుతాయని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. శీలంవారిపల్లి గ్రామంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా 22వ ఆర్ సి సి క్రికెట్ పోటీలను మంగళవారం తిలకించి విజేతలకు బహుమతులు ప్రదానం చేసారు. పోటీలలో ప్రథమ బహుమతి 50,116 రూపాయలు కదిరి ప్రకాశ్ రావు %ఇ%బ్రదర్స్ ,ద్వితీయ బహుమతి 30,116 రూపాయలు మునగల ప్రవీణ్ కుమార్ రెడ్డి,తృతీయ బహుమతి 20,116 రూపాయలు కదిరి రత్నం, చతుర్థ బహుమతి 10,116 ఇరగని చలపతి రావు సమకూర్చారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతిని శీలంవారిపల్లి కు చెందిన లక్కీ లెవెన్ కెప్టెన్ కదిరి శివ ,ద్వితీయ బహుమతిని సీఎస్ పురం కు చెందిన చింటూ పాంథర్స్ టీం ,తృతీయ బహుమతి శీలం వారిపల్లి కు చెందిన ఎస్.ఎస్.యం.బి లెవన్స్, చతుర్థ బహుమతి యు.ఎస్.కె ఉదయగిరి టీమ్ లు గెలుచుకున్నారు. ఈ సంధర్భంగా కదిరి బాబురావు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఆర్ సి సి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. శ్రీరామనవమి పండుగకు క్రికెట్ పోటీలు నిర్వహించడం వల్ల యువత చెడు వ్యసనాల బారిన పడకుండా ఎంతో దోహదం చేస్తాయన్నారు. క్రికెట్ పోటీలు యువకుల్లో ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఎంతో చక్కగా క్రికెట్ పోటీలు నిర్వహించిన కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కదిరి ప్రకాశ్ రావు, కదిరి పార్థసారథి, ఉప సర్పంచ్ టి బాబురావు, మాజీ ఎంపీటీసీ మునగల నారాయణ రెడ్డి, ఇరగని చలపతిరావు ,పిడుగు హరి నారాయణ ,మూరం కాశిరెడ్డి,కదిరి రత్నం ,కదిరి నరసింహం ,శీలం మాధవరెడ్డి ,మునగల వెంకటేశ్వరరెడ్డి,లింగం జాలయ్య, షేక్. నాయబ్,శంకరశెట్టి శేషయ్య, గ్రామస్థులు, ఆర్. సి . సి. కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్పిజి గ్యాస్ సిలిండర్ ధర పెంపుతో చిరుద్యోగులు, పెన్షనర్లు ఆందోళన

*మంగళవారం నుంచి 50 రూపాయలు పెరిగిన ఎల్పిజి గ్యాస్ సిలిండర్ ధర.*

*సోమవారం అర్ధరాత్రి వరకు 880 రూపాయలుగా విక్రయం.*

*మంగళవారం నుంచి 50 రూపాయలు పెరిగి 930 రూపాయలకు చేరిన సిలిండర్ ధర.*

*ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్న చిరుద్యోగులు, పెన్షనర్లు.*




**కొమరోలు పెన్ పవర్ ఏప్రిల్ 8**

కేంద్ర ప్రభుత్వం సోమవారం అర్ధరాత్రి నుంచి ఎల్పిజి గ్యాస్ సిలిండర్ ధరపై 50 రూపాయలు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల ముఖ్యంగా చిరుద్యోగులు, పెన్షనర్లు ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తున్నది. అందువల్ల కేంద్ర ప్రభుత్వము పెంచిన గ్యాస్ ధర పేదలపై ఎలాంటి ప్రభావం చూపదని పలువురు అంటున్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం పెంచిన 50 రూపాయల ధర ధనికులపై పెద్ద ఉద్యోగులపై కూడా పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు అని పలు వ్యాఖ్యానిస్తున్నారు .కాగా చిరుద్యోగులు ,ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులు , అంగన్వాడి టీచర్లు, కార్యకర్తల తోపాటు పెన్షనర్లపై ప్రభావం చూపుతోందని చెబుతున్నారు. సోమవారం అర్ధరాత్రి వరకు గ్యాస్ సిలిండర్ ను కొమరోలులో 880 రూపాయలుగా విక్రయించారు. అయితే మంగళవారం ఉదయం నుంచి 50 రూపాయలు పెరగడంతో 930 రూపాయలుగా విక్రయిస్తున్నారు . కేంద్ర ప్రభుత్వం ఎల్పిజి గ్యాస్ సిలిండర్ ధరపై 50 రూపాయలు పెంచడం పట్ల చిరుద్యోగులు, పెన్షనర్లు ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## రాష్ట్ర ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం, బాధితులకు ఎల్.వో.సి అందించిన మాజీ మంత్రి ప్రత్తిపాటి



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 8 :**

చిలకలూరిపేట : గత ప్రభుత్వం రోగుల్ని పట్టించుకోకుండా, ని నిలిపేసి పేద ప్రజల మరణానికి కారణం అయ్యింది, కానీ కూటమి ప్రభుత్వంలో ఏ ఒక్కరికి ఆలా జరగకూడదు అని %ఫ్రుఖష్ట్రఓ% నిధుల్ని ప్రజలకు అందిస్తూ, వైద్యం చేయించుకోలేని వారికి ముందుగా ఇచ్చి వారి వైద్యానికి సహాయం చేసి కూటమి ప్రభుత్వం వారిని ఆదుకుంటున్నది అని మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు, అనంతరం బాధితులకు 2,00,000 రూపాయలను అందచేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నెల్లూరి సదాశివరావు , జవ్వాజి మదన్ , కామినేని సాయిబాబా , మద్దిబోయిన శివ పాల్గొన్నారు.

# యువకుడి ప్రాణం తీసిన బెట్టింగ్



**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 8:**
పట్టణంలో ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కనిగిరి ప్రాంతానికి చెందిన కల్లూరి శివ నాగరాజు(26) కందుకూరు పోస్టాఫీస్ సెంటర్ సమీపంలోని వెంకటరమణ లాడ్జిలో గది తీసుకున్నాడు. ఏమైందో ఏమో అదే గదిలో ఉరేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. కనిగిరిలో క్రికెట్ బెట్టింగ్ వేసి అప్పులపాలైనట్లు సమాచారం.

# గ్యాస్, పెట్రోలు, డీజల్ ధరలు తగ్గించకపోతే ఉద్యమం తప్పదు- సిపిఎం




**పామూరు, పెన్ పవర్,ఏప్రిల్8.**
పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో ఉద్యమాల చేపడతామని సిపిఎం మండల కార్యదర్శి షేక్ ఖాదర్ భాషా హెచ్చరించారు. మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో సుందర భవనం సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఖాదర్బాషా మాట్లాడుతూ కేంద్రముల బిజెపి ప్రభుత్వం అమలుపరుస్తున్న ధరలో లను రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు పరచడంలో ప్రజలపై త్రీవ్రమైన బార%ళి% మోపుతుందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని తెలిపారు. గ్యాస్ డీజిల్ పెట్రోల్ ధరలు 50 రూపాయల పెంచడం దుర్మార్గమని అన్నారు. పక్క రాష్ట్రాలను చూసి సిగ్గు తెల్చుకోవాలన్నారు. పశ్చిమ ప్రాంతం ప్రజలు వలస పోతుంటే వారిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సిపిఎం జిల్లా నాయకులు కే మాలాద్రి ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమంలో యాట వీరనారాయణ, ఎం విటలరావ్, సయ్యద్ గౌస్ బాషా, షేక్ ఇస్మాయిల్, శ్రీను, సుభాని, చల్లా వెంకటేశ్వలు, షేక్ నాయబా, ఎం రామయ్య, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# అన్న క్యాంటీన్ల నిర్వహణ పరిశీలించిన తెదేపా నేతలు

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు ఏప్రిల్ 08**
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు సూచనలు మేరకు ఒంగోలు నగరం లోని అన్న క్యాంటీన్ల నిర్వహణ, భోజన సదుపాయాలు, మౌలిక వసతుల కల్పన ను ఒంగోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేతలు మంగళవారం పరిశీలించారు. అక్కడే భోజనం చేసి ఆహార నాణ్యత పై సంతృప్తి వ్యక్తం చేశారు. రుచిలో,శుచిలో ఎక్కడ లోపం లేకుండా రూ.5/-లకే పేదవాడి కడుపునింపుతున్న ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు,అన్న క్యాంటీన్ల నిర్వాహకులకు,స్థానిక శాసన సభ్యులు దామచర్ల జనార్ధన రావు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, ఒంగోలు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, ఒంగోలు పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ బెజవాడ మురళీకృష్ణ, త్రోవగుంట హై స్కూల్ చైర్మన్ చిరంజీవి పాల్గొన్నారు.



# కుకింగ్ ఏజెన్సీ తొలగింపులో
# గందరగోళం

- కోర్టు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ బలవంతంగా బయటికి పొమ్మన్నారు
- వైసీపీ కాబట్టే బలవంతంగా తొలగించారు
- షేక్ ముంతాజ్ బేగం
- త్రిసభ్య కమిటీ ఉత్తర్వుల మేరకే తొలగించాం
- ప్రధానోపాధ్యాయురాలు ద్వారకా రాణి













**కందుకూరు పెన్ పవర్, ఏప్రిల్ 8**
పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో కుకింగ్ ఏజెన్సీ తొలగింపు విషయం మంగళవారం గందరగోళం ఏర్పడింది. గత ప్రభుత్వ హాయంలో ఏజెన్సీ నిర్వహిస్తున్న షేక్ ముంతాజ్ బేగంను కూటమి ప్రభుత్వం రాగానే తొలగించారు. అయితే ముంతాజ్ బేగం ఎటువంటి నోటీసులు లేకుండా బలవంతంగా తొలగించారని కోర్టుకు వెళ్లింది. దీంతో కోర్టు ఆర్డర్ ప్రకారం గతేడాది డిసెంబర్ 8వ తేదీ నుంచి ముంతాజ్ బేగంకు కుకింగ్ ఏజెన్సీ అప్పగించారు. అప్పటి నుంచి వారు కుకింగ్ ఏజెన్సీ నిర్వహిస్తూ మద్యాహ్నం భోజనాన్ని విద్యార్థులకు పెడుతున్నారు. అయితే త్రీసభ్య కమిటీ ద్వారా ఈ నెల 8వ తేదీ నుంచి కుకింగ్ ఏజెన్సీ ముంతాజ్ బేగంకు తొలగించి రిజ్వానా ను కుకింగ్ గా నియమించాలని ఉత్తర్వులు ఇచ్చారు. దీనిపై పాఠశాల హెచ్ఎం ద్వారకారాణి సోమవారం ముంతాజ్ బేగంకు త్రిసభ్యకమిటీ ఉత్తర్వులు ఇవ్వగా తీసుకోలేదు. తిరిగి మంగళవారం మధ్యాహ్యం భోజనం వండేందుకు ముంతాజ్ బేగం పాఠశాలకు రాగా హెచ్ఎం మిమ్మల్ని తొలగించారని చెప్పాము కదా త్రిసభ్య కమిటీ ఇచ్చిన ఉత్తర్వులు ప్రకారం కుకింగ్ ఏజెన్సీ ఏజెన్సీ రిజ్వానాకు ఇస్తున్నట్లు తెలిపారు. దీంతో మాకు సమయం ఇవ్వకుండా ఇప్పటికిప్పుడు వెళ్లిపోమని చెపితే ఎలా వెళ్తామని, మాకు సమయం కావాలని కోరారు. దీనిపై కొంత గందరగోళ పరిస్థితి ఏర్పడింది. అలాగే కుకింగ్ రూమ్ తాళాలు అప్ప చెప్పమని ద్వారకాలని అడగడంతో వారు అందుకు కోర్టు ఆర్డర్ ఉంది కదా ఇప్పుడు మమ్మల్ని ఎలా ఖాళీ చేయిస్తారని మాకు నాలుగు నెలల నుంచి బిల్లులు రావాలని దీనికి సమాధానం చెప్పమని తాళాలు మీ దగ్గర ఉండాల్సిన అవసరం లేదు తాళాలు హెచ్ఎం దగ్గర మాత్రమే ఉంటాయని ద్వారక రాణి అన్నారు.దీంతో పట్టణ పోలీసులు వచ్చి ఏజెన్సీ నిర్వాహకులు, హెచ్ఎంతో మాట్లాడే నూతనంగా ఏర్పాటు చేసిన రిజ్వానాకు వంట చేయాలని అప్పగించారు. దీంతో తాళాలు తీయడంతో ముంతాజ్ బేగం వంట సామాన్లు మొత్తం బయటపెట్టారు. అనంతరం నూతన కుకింగ్ నిర్వాహకులు వంట ప్రారంభించారు.

**అన్యాయంగా తొలగించారుజ ముంతాజ్ బేగం కుకింగ్ ఏజెన్సీ...**

కోర్టు ఆర్డర్ ప్రకారం వారు తిరిగి ఏజెన్సీని అప్పగించారు. మద్యాహ్నం భోజనం ఎంతో నాణ్యతగా, రుచిగా చేసి పెడుతున్నాం. అయినా నాకు నోటీసులు ఇచ్చారు. నోటీసులు ఇచ్చిన దానిపై కోర్టుకు వెళ్లి ఉన్నాం. కోర్టు గత నెల 28న నోటీసులపై నివేదిక అడిగి ఉంది. నివేదిక ఇచ్చిన ఇచ్చిన కోర్టు నుంచి ఉత్తర్వులు వచ్చే వరకైనా ఆగడం లేదు. ఎవరెవరో అధికారులు వచ్చి తనిఖీలు చేసికొని వెళ్లారు. పిల్లలు మాపై ఎలాంటి ఆరోపణలు చేయలేదు. అయినా మమ్మల్ని అన్యాయంగా తొలగించారు.పోలీసులు వచ్చి ఏజెన్సీ నిర్వాహకులు. హెచ్ఎంతో మాట్లాడే నూతనంగా ఏర్పాటు చేసిన రిజ్వానాకు వంట చేయాలని అప్పగించారు.

**వైసీపీ కాబట్టే ఇబ్బంది పెడుతున్నారు....**

ఆరూర్, ముంతాజ్ బేగం భర్త...... కేవలం వైసిపి అని అన్యాయంగా మమ్మల్ని కుకింగ్ ఏజెన్సీ నుంచి తొలగించారు. అధికారులు ఇచ్చిన నోటీసులపై కోర్టులో సమస్య కొనసాగుతున్నా అర్ధాంతరంగా కావాలనే తొలగించారు. మాజీ ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి మనిషిని అనే కక్షతో అదికారులు తొలగించారని ఆరోపించారు.

**త్రీమెన్ కమిటీ ఉత్తర్వులు మేరకు తొలగించాం: ప్రధానోపాధ్యాయురాలు ద్వారకారాణి...**

గతంలో కోర్టు ఉత్తర్వులు ప్రకారం తిరిగి ముంతాజ్ బేగంకు ఏజెన్సీ అప్పగించారు. అన్నం నాణ్యంగా వండడం లేదని విద్యార్థులు తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. ఎన్నిసార్లు చెప్పిన తీరు మారలేదని అన్నారు. తిరిగి త్రీమెన్ కమిటీ ఇచ్చిన ఉత్తర్వులు ప్రకారం ఏజెన్సీని తొలగించి నూతనంగా ఏజెన్సీకి ఇచ్చాము. ఉన్నతాధికారులు ఇచ్చిన ఉత్తర్వులు ప్రకారం ఏజెన్సీని తొలగించడం జరిగిందన్నారు. నూతన ఏజెన్సీకు అప్పగించాం. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా మద్యాహ్నం భోజనం వడ్డిస్తున్నాం అని అన్నారు.

## మహిళల స్వయం ఉపాధి లక్ష్యంగా
# కూటమి ప్రభుత్వం చేయూత డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ





**దొనకొండలో ఏప్రిల్ 8 పెన్ పవర్**
మండల కేంద్రంలో మహిళలకు ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ లి. ఆధ్వర్యంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కుట్టు మిషన్లను పంపిణీ చేశారు.

**ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ...**

మహిళలు ఆర్థికంగా ఎదగాలని వారి స్వశక్తి పై నిలబెట్టాలని పారిశ్రామికవేత్తలుగా వారిని తయారు చేయాలన్న లక్ష్యంతో మన కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుంది. మన ప్రియతమ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఇటీవల మార్కాపురం వచ్చిన సందర్భంలో కూడా మహిళల స్వయం ఉపాధికి ఆర్థిక పరిపుష్టతకు మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతానని మాట ఇచ్చిన విషయం మీ అందరికీ తెలిసిందే. మన కూటమి ప్రభుత్వంలో మహిళల సాధికారికతకు ఆర్థిక పరిపుష్టికి ఎంతో కృషి చేస్తున్నాం. డ్వాక్రా సంఘాలను నెలకొల్పిన ఘనత మన తెలుగుదేశం పార్టీదే. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలలో ఒక మనోధైర్యాన్ని నింపగలిగాం కుటుంబాన్ని పోషించుకోగలం మా కాళ్ళపై మేము నిలబడగలమన్న నమ్మకం మహిళలలో కలిగించగలిగా ఒక మహిళగా నాకు మహిళల బాధలు తెలుసు మహిళల బాధ్యతలు తెలుసు మన కూటమి ప్రభుత్వంలో మహిళలకు సంపూర్ణ భద్రత ఉంటుందని మీకు ఏ సమస్య వచ్చినా మీ ఇంటి కుటుంబబిడ్డగా మీ ఆడబిడ్డగా మీ అక్కగా మీ కూతురుగా నాకు నేరుగా వచ్చి చెప్పుకోవచ్చు అని డాక్టర్ లక్ష్మీ ఈ సందర్భంగా మహిళలకు పిలుపునిచ్చారు. మన కూటమి ప్రభుత్వానికి మహిళలందరూ అండగా నిలబడాలని కోరారు మన ప్రభుత్వ పథకాలను మన ప్రభుత్వ మంచి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేర్చే బాధ్యత మహిళలు అన్నారు ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం దీపం శ్రీ పథకం ద్వారా ఉచిత గ్యాస్ పంపిణీ అమలు చేస్తున్నామన్నారు త్వరలో ఉచిత బస్సు సౌకర్యం కూడా మన ప్రభుత్వం అందిస్తుందని ఆమె వివరించారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ శ్రీదేవి ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతులసహకార ఆర్థిక సంస్థఅధికారులు దొనకొండ మండల టిడిపి అధ్యక్షులు నాగులపాటి శివకోటేశ్వరరావు, మండల జడ్పిటిసి నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు మోడీ వెంకటేశ్వర్లు వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, కూటమి శ్రేణులు ఉన్నారు.




On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ తొలిప్రాధాన్యత

**ఎన్.ఎస్.పీ మెయిన్ కెనాల్ అనుబంధ మేజర్లలో కంప, పూడిక తొలగింపు పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే**

**స్వయంగా ఎక్సకవేటర్ తో పూడిక తొలగించిన ప్రత్తిపాటి**





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 8 :**

రైతుల ప్రయోజనాల్లో కూటమిప్రభుత్వం రాజీపడదని, గోదావరి జలాలతో రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయాలన్న చంద్రబాబు సంకల్పం కచ్చితంగా సాకారమవుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. నియోజకవర్గంలోని ఎన్.ఎస్.పీ కెనాల్ మెయిన్ కెనాల్ పరిధిలోని ఎన్.ఆర్ మేజర్, పెదనందిపాడు,, తుర్లపాడు మేజర్ కాలువల్లోని కంప, పూడిక తొలగింపు పనుల్ని మంగళవారం ప్రత్తిపాటి ప్రారంభించారు. స్వయంగా ఎక్సకవేటర్ నడిపి పనులు ప్రారంభించిన అనంతరం ఆయన రైతులతో మాట్లాడారు. కోటిరూపాయల వ్యయంతో, ప్రధాన మేజర్లలో 24చోట్ల పూడిక తొలగింపు పనులు ప్రారంభించడం జరిగిందని, పనులన్నీ సకాలంలో పూర్తయ్యేలా అధికారులు దగ్గరుండి పర్యవేక్షించాలని ప్రత్తిపాటి సూచించారు. ఏదో మొక్కుబడిగా కాకుండా రైతులకు ఇబ్బందులు లేకుండా పూడికతీత పనులు జరగాలన్నారు. నీటిప్రవాహానికి ఎక్కడ అడ్డంకులు ఉన్నాయో గుర్తించి, రైతుల అభిప్రాయాలు తెలుసుకొని పనులు చేయాలన్నారు. తొలగించిన కంపను కాలువగట్లపై అలానే వదిలేయకుండా వెంటనే దాన్ని తొలగించాలని ప్రత్తిపాటి అధికారులకు సూచించారు. నీటిసంఘాల అధ్యక్షులు రైతులతో మాట్లాడుతూ, పనుల్ని నిత్యం పర్యవేక్షించాలని పుల్లారావు చెప్పారు. కంప, పూడిక తొలగింపు ఎప్పట్లోగా పూర్తిచేస్తారని ప్రత్తిపాటి ప్రశ్నించగా, నెలలోపు పూర్తిచేస్తామని అధికారులు, కాంట్రాక్టర్ సమాధానమిచ్చారు. నెలతర్వాత మరలా పనులు పరిశీలిస్తానని, రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే, సరిగా చేయని పనుల్ని మరలా కాంట్రాక్టర్ తో చేయిస్తానని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, కామినేని సాయిబాబు, జవ్వాజి మధన్ మోహన్, కుర్ర రత్తయ్య, వెంకట రత్తయ్య, రాఘవయ్య, మద్దూరి వీరారెడ్డి, శ్రీనివాసరెడ్డి, పోపూరి రామారావు, కందిమళ్ళ రఘురామారావు, సుబ్బారావు, తోకల రాజేష్, పోతురాజు, కల్లూరి శ్రీనివాసరావు, డి.ఈ శ్రీనివాసరావు అధికారులు తదితరులున్నారు.



# పెన్ పవర్

## గుంటూరు । బాపట్ల । పల్నాడు



# దర్జాగా ప్రభుత్వ భూములు కబ్జా...

**పట్టించుకోని రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు**

**పెన్ పవర్ కారంపూడి ఏప్రిల్ 8**

కారంపూడి మండలంలోని ప్రధాన నగరమైన కారంపూడి పట్టణంలో ఎక్కడైనా ప్రభుత్వ భూమి కనపడిందంటే గద్దలాగా అక్కడకి వెళ్లి ప్రభుత్వ భూమిని ఆక్రమించడం.. భూకబ్జాదారులకు పరిపాటిగా మారిపోయింది. పట్టణంలోని వినుకొండ రోడ్డుకు వెళ్లే రహదారి పక్కన సుమారు మూడు ఎకరాలు భూమిని భూ కబ్జాదారులు ఆక్రమించి .. రెవిన్యూ శాఖ పర్మిషన్ లేకుండా లేఔట్లు వేసి అమ్మకాలు కొనసాగిస్తున్నారు.. ఇప్పటికే సుమారు 2 కోట్ల రూపాయలను దండుకున్నట్లు మండలంలో ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎక్కడ ప్రభుత్వ భూమి అని తెలిసిన దర్జాగా కబ్జాదారులు భూమిని కబ్జా చేసిన కూడా రెవిన్యూ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వ భూమిని కబ్జా చేయడమే.. ఎటువంటి అనుమతులు లేకుండా.. లేఅవుట్ వేసి అమ్మకాలు జరపటం పరిపాటిగా మారింది. ప్రభుత్వ భూమి లేఅవుట్లు వేసి అమాయకమైన ప్రజలను మభ్యపెట్టి... ప్రజలకు కట్టబెడుతున్నారు. పేరుకేమో.. రాజకీయ నాయకులు అని చెప్పుకుంటూ.. గత ప్రభుత్వ నాయకులకు ఎక్కడ ప్రభుత్వ భూమిని కనబడిన కబ్జా చేస్తూ అమ్మకాలు కొనసాగించారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం మండలంలో ప్రభుత్వానికి అవసరాల నిమిత్తం ప్రభుత్వ భూమి అని చూద్దామన్న కనపడని పరిస్థితిగా మారిపోయింది.. దీనికి రెవెన్యూ శాఖలో కొంతమంది అధికారులు కబ్జాదారులకు వత్తాసు పలుకుతూ



భూకబ్జాదాల్లో సహకరించడంతో ప్రభుత్వం భూమి కనపడిన పరిస్థితి ఏర్పడింది.. రెవిన్యూ పోరంబోకుతో పాటు ఇరిగేషన్ శాఖకు సంబంధించి సుమారు మూడు ఎకరాల భూమిని ఓ వైసిపి నేత దర్జాగా కబ్జా చేసి.. ప్రభుత్వ అనుమతులు లేకుండా లేఔట్ లేసి.. అమాయక ప్రజలకు స్థలాలను సెంట్లు లెక్కన అమ్మకాలు జరిపి సుమారు రెండు కోట్ల వరకు దండుకున్నట్లు తెలుస్తుంది. ఇంత జరుగుతున్న అధికారులు సైతం చూసి చూడనట్లుగా వ్యవహరించడంతో పళ్ళు విమర్శలు దారి తీస్తున్నాయి.. కొంతమంది కూటమినేతల సైతం పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారులు మౌనం పై ఎందుకనేది ప్రశ్నార్థకంగా మిగిలిపోయింది.. ఇప్పటికైనా రెవెన్యూ శాఖ ఇరిగేషన్ శాఖ అధికారులు స్పందించి సంయుక్తంగా కలిసి ప్రభుత్వ భూములు కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

# స్క్రిప్ట్ చదవడం కాదు..

# కామన్ సెన్స్ వాడు పేర్నీ నాన్ని - కొల్లు రవీంద్ర..!

**గత ఐదేళ్లు రాష్ట్రంలో మద్యం మాఫియా కనిపించలేదా?**

**తప్పు చేయకుంటే ముందస్తు బెయిల్ కోసం ఎందుకు ప్రయత్నిస్తున్నారు?**

**దేశంలో ఎక్కడా లేని పిచ్చి మద్యాన్ని తెచ్చి ప్రజల ప్రాణాలు తీసింది వైసీపీ నేతలే**

**మద్యం స్కాంపై సీఐడీ విచారణ వేయగానే తాడేపల్లిలో ఫైళ్లు తగులబెట్టారు.**

**మద్యం షాపుల ముందు టీచర్లను కాపలా పెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డిది.**

**పేదల బియ్యాన్ని బొక్కితిన్నోళ్లు నీతులు చెప్పడం హాస్యాస్పదంగా ఉంది.**

**వైసీపీ లిక్కర్ స్కాం బయటపెట్టి తీరుతామని మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్.**





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 08:**

ప్రభుత్వ మద్యం షాపుల పేరుతో పేదల రక్తాన్ని తాగిన వైసీపీ నేతలు నేడు మద్యం వ్యాపారంలో ఏదో జరిగిపోతోందని వాగుతుంటే ఆశ్చర్యంగా ఉందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు. మచిలీపట్నం పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. వైసీపీ మద్యం కుంభకోణంపై విచారణ వేగవంతం కావడంతో ప్రజల దృష్టి మరల్చమని వచ్చిన ఆదేశాల మేరకు మీడియా ముందుకు స్క్రిప్ట్ తీసుకొచ్చి ఏదేదో వాగుతున్నాడన్నారు. మద్యం దోపిడీ లక్ష్యంతో గతంలో ఎక్సైజ్ శాఖను నాశనం చేశారు. ప్రభుత్వ మద్యం షాపుల పేరుతో రూ.50 ఉండే క్వార్టర్ రూ.200కి అమ్మి ప్రజల్ని దోచుకున్నారు. మద్య నిషేధం చేస్తానన్న జగన్ రెడ్డి ఐదేళ్లలో ఎందుకు చేయలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మద్యం దోపిడీకి ఎవరూ అడ్డు రాకుండా ఉండేందుకు డిస్టిలరీలను బెదిరించి, భయపెట్టి హస్తగతం చేసుకున్నారని తెలిపారు. మొత్తం కుంభకోణంపై సీఐడీ విచారణ జరుగుతోందని, ప్రతి ఒక్కరి పాత్రను బట్టబయలు చేసి చూపిస్తాం.తప్పు చేయనపుడు ముందస్తు బెయిల్ కోసం ఎందుకు ప్రయత్నిస్తున్నారు? ఫైళ్లు ఎందుకు తగులబెట్టారు?

వైసీపీ నేతలు ఎన్ని కల్లబొల్లి కబుర్లు చెప్పి ప్రజల్ని మభ్యబెట్టాలని చూసినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. బెల్టు షాపుల గురించి మాట్లాడుతున్న వైసీపీ నేతలు.. గత ఐదు సంవత్సరాలు కొన్ని మండలాల్లో మద్యం షాపులే లేకుండా చేసి బెల్టు ఏర్పాటు చేయడం వాస్తవం కాదా అని నిలదీశారు. దేశం మొత్తం దొరికే మద్యం బ్రాండ్లను ఏపీ నుండి తరిమేశారు. కల్తీ బ్రాండ్లను ప్రజల నెత్తిన బలవంతంగా రుద్దారు. ఇదే అదనుగా కొంత మంది సరిహద్దు రాష్ట్రాల నుండి మద్యాన్ని అక్రమంగా రవాణా చేసి జేబులు నింపుకున్నారు. ఫలితంగా రాష్ట్ర ఆదాయం ఘోరంగా పడిపోయింది. 2019 నాటికి తెలంగాణతో పోలిస్తే ఎక్సైజ్ ఆదాయం వ్యత్యాసం రూ.4 వేల కోట్లు ఉండగా, 2024 నాటికి రూ.42 వేల కోట్లకు చేర్చారు. కూటమి అధికారంలోకి వచ్చాక అత్యంత పారదర్శకంగా మద్యం షాపుల కేటాయింపును నిర్వహించింది. 90 వేల దరఖాస్తులు రాగా, రూ.1800 కోట్ల ఆదాయం దరఖాస్తుల రూపంలో ప్రభుత్వానికి వచ్చింది. మరోవైపు ఎన్నికల హామీ మేరకు గీత కులాలకు 340 మద్యం షాపుల్ని కేటాయించాం. 350కి పైగా నాణ్యమైన మద్యం బ్రాండ్లను తీసుకొచ్చాం. మరోవైపు మద్యం క్వాలిటీని 13 రకాలుగా పరీక్షించిన తర్వాతే షాపులకు తరలిస్తున్నాం. ట్రాక్ అండ్ ట్రేస్ విధానంతో డిస్టిలరీ నుండి బయటకొచ్చినప్పటి నుండి వినియోగదారుడికి చేరే వరకు ప్రతి బాటిల్ ట్రాక్ చేసేలా ఏర్పాటు చేశాం. గతంలో జగన్ రెడ్డి తరిమేసిన బ్రాండ్లను ఏపీకి తీసుకొచ్చాం. ఫలితంగా సరిహద్దుల నుండి మద్యం అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాం. జగన్ రెడ్డి హయాంలో తయారు చేసిన కల్తీ మద్యాన్ని డిపోల్లోనే దాచిపెట్టామని, వాటిని ఇప్పటికే పరీక్షించి నివేదికలు సిద్ధం చేశామన్నారు. సీఐడీ, సిట్ విచారణ వేగవంతంగా జరుగుతోందని, డిస్టిలరీల్లో విద్యుత్ బిల్లుల వినియోగాన్ని కూడా పరిశీలిస్తున్నామన్నారు. మీ అరాచకాలకు సంబంధించిన సాక్ష్యాలన్నీ భద్రంగా ఉన్నాయని, భయపడాల్సిన అవసరం లేదని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్లు రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడి అమ్మకాలతో యువత జీవితాలు చిత్తయ్యాయి. మహిళలపై అఘాయిత్యాలు పేట్రేగిపోయాయి. జగన్ రెడ్డి ఇంటి సమీపంలోనే ఒక యువతిపై అత్యాచారం చేస్తే కనీసం నిందితుడిని అరెస్టు చేయలేదు. కానీ నేడు ఆడపిల్లపై చేయి వేయాలంటే కూడా భయపడే పరిస్థితిని రాష్ట్రంలో కల్పించాం. సోషల్ మీడియా పోస్టుల గురించి, అరెస్టుల గురించి మాట్లాడే అర్హత కూడా వైసీపీ నేతలకు లేదని గుర్తుంచుకోవాలి. సోషల్ మీడియాలో ఒక పోస్టు పెట్టారనే నెపంతో 72 ఏళ్ల రంగనాయకమ్మను, అంకబాబును ఏ స్థాయిలో చిత్రహింసలకు గురి చేశారో మరిచిపోయారా అని ప్రశ్నించారు. తోట చంద్రయ్య, కంచర్ల జల్లయ్య లాంటి బీసీ బిడ్డలను నడి రోడ్డుపై పీకలు కోసి చంపిన నీచ చరిత్ర వైసీపీ నేతలదే. ఎన్నికల పరిశీలనకు వెళ్లిన టీడీపీ నేతలపై హత్యాయత్నం చేసిన తురకా కిషోర్‌కు మున్సిపల్ ఛైర్మన్ పదవి ఇవ్వడం అరాచకాలను ప్రోత్సహించడం కాదా పేర్నీ అని ప్రశ్నించారు. రాష్ట్రంలో అత్యంత పారదర్శక పాలనకు శ్రీకారం చుట్టాం. ఇసుక, మద్యం పాలసీలే అందుకు నిదర్శనం. పేదల బియ్యాన్ని పందికొక్కులా బొక్కి తిన్న వ్యక్తి మీడియా ముందుకొచ్చి నీతులు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంది. స్క్రిప్ట్ చదవడం కాదు.. కామన్ సెన్స్ వాడాలి అని చురకలంటించారు. 8000 బస్తాల పేదల బియ్యాన్ని దోచుకుని పోలీసుల నుండి తప్పించుకుని తిరిగారు. బియ్యం దందా మొత్తాన్ని బయటపెట్టి తీరుతాం. తప్పు చేసిన వారు తప్పించుకోలేరని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోంది. అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే ఆర్థికాభివృద్ధిలో దేశంలోనే ఏపీని రెండో స్థానంలో నిలబెట్టిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. పెట్టుబడుల ప్రవాహం మొదలైంది. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. పి4 కార్యక్రమంతో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకున్నాం. 74ఏళ్ల వయసులోనూ చంద్రబాబు నాయుడు కాళ్లకు చక్రాలు కట్టుకుని దేశ విదేశాలు తిరుగుతూ పెట్టుబడులు తీసుకొస్తున్నారు. పరిశ్రమల స్థాపినతో ఉద్యోగాలు కల్పించేందుకు తపిస్తున్నారు. మరోవైపు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గ్రామీణ అభివృద్ధి లక్ష్యంగా అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నారు. గ్రామాల్లో తాగునీరు, రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. రాష్ట్రంలోని మానవ వనరుల ప్రపంచ స్థాయిలో అభివృద్ధి చేసేందుకు మంత్రి నారా లోకేశ్ శ్రమిస్తున్నారు. ఇలాంటి మంచి పనుల నుండి ప్రజల దృష్టి మరల్చేందుకు కొంత మంది స్క్రిప్ట్ పట్టుకుని మీడియా ముందు దుష్ప్రచారం చేస్తున్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా, ఎన్ని ఆరోపణలు చేసినా.. రాష్ట్ర అభివృద్ధే మాకు తొలి ప్రాధాన్యం. అదే సమయంలో తప్పు చేసిన ఏ ఒక్కరిని కూడా వదిలి పెట్టే ప్రశక్తే లేదని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.

# లంకమ్మ తల్లికి ఎమ్మెల్యే సతీమణి పూజలు



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 08:**

భక్తుల కొంగు బంగారం, కొలిచే వారికి కోటి వరాలిచ్చే దైవంగా భక్తుల పూజలు అందుకుంటున్న అవనిగడ్డ గ్రామ దేవత శ్రీ లంకమ్మ అమ్మవారి దేవాలయ వార్షిక జాతర మహోత్సవం పురస్కరించుకొని చేపట్టిన ఊరేగింపు ఘనంగా జరుగుతోంది. గ్రామ సంచారంలో ఉన్న అమ్మవారికి మంగళవారం ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఇంటి వద్ద స్వాగతం పలికారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సతీమణి విజయలక్ష్మి, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి పసుపు కుంకుమలు, పట్టు వస్త్రాలు సమర్పించారు.

# స్వయం ఉపాధి కల్పన కోసం రుణాలు మంజూరు చేయండి.. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని

## బీసీ. ఓబీసీ, ఓసీ,లబ్ధిదారులకు రుణమేళ





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 8 :**

చిలకలూరిపేట : స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో ఉన్న మైలవరపు గుండయ్య కౌన్సిల్ హాల్ నందు సోమవారం నాడు బీసీ,ఈ బీసీ, ఓసి లబ్ధిదారులకు కార్పొరేషన్ లోన్లకు సంబంధించి,మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన రుణాల కోసం ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకున్న వారికి, బ్యాంక్ మేనేజర్ల ఆధ్వర్యంలో అర్జీల స్వీకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ,చొరవతో జిల్లాలోనే అత్యధిక శాతం మందికి రుణాలు మంజూరు అయ్యే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు, చిన్న చితక వ్యాపారాలు చేసే అవకాశం ఉన్న ప్రతి వక్కరు రుణం కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచనలు చేశారు .2024-25 ఆర్థిక సంవత్సరానికి బీసీ, ఈబీసీ, ఓసీ వర్గాలకు వ్యవసాయం, రవాణా, పరిశ్రమలు, ఎలక్ట్రానిక్ సర్వీసులు, చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుని ఆర్థికంగా స్థిరపడేందుకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను కోరారు.

# ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు







**వేటపాలెం, పెన్ పవర్, ఏప్రిల్ 08**

వేటపాలెం మండలం కొత్తపేట లక్ష్మీ శ్రీనివాస కాలనీ శ్రీవిజయగణపతి ఆలయంలో కళ్యాణ పట్టాభిషేక ఏకాంత సేవ మహోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితుల ఆశీర్వచనలు అందుకున్నారు.ఆయన వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైయస్ జగన్ పర్యటనలో భద్రతా వైఫల్యం

**హెలికాప్టర్ విండ్‌షీల్డ్ ధ్వంసంపై అనుమానాలు.**

**కుట్రపూరితంగానే పోలీస్ భద్రతను తొలగించారా?**

**వైయస్ జగన్ భద్రతపై ప్రతిసారీ ఇదే నిర్లక్ష్యం.**

**మండిపడ్డ ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి.**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 08:**

తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి.వైయస్ జగన్ ముందుగా సమాచారం ఇచ్చే రామగిరికి వెళ్లారు. మాజీ సీఎంకు కనీస భద్రత కల్పించాల్సిన బాధ్యత లేదా? ఆయన ప్రతి పర్యటనలోనూ పోలీసుల తీరు ఇదే రకంగా ఉంది. కూటమి ప్రభుత్వ ఆదేశాలతో పోలీసులు వైయస్ జగన్ భద్రతను పట్టించుకోవడం లేదు.

**ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి ధ్వజం.**

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ రామగిరి పర్యటనలో పోలీసుల భద్రతా వైఫల్యం ప్రస్ఫుటమైందని ఎమ్మెల్సీ, వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయం ఇన్‌చార్జ్ లేళ్ళ అప్పిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రామగిరిలో హెలికాప్టర్ విండ్‌షీల్ట్ ధ్వంసంపై పలు అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. ముందుస్తు సమాచారంతోనే వైయస్ జగన్ పర్యటించినా పోలీసులు కనీస బందోబస్త్ కూడా ఏర్పాటు చేయకపోవడం వెనుక కుట్ర ఉందా అనే సందేహం కలుగుతోందని అన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే..

ఇటీవల రామగిరి ఎంపీపీ ఎన్నికల సందర్భంగా తెలుగుదేశం పార్టీ నేతలు చేసిన దౌర్జన్యాలు, అరాచకాల నేపథ్యంలో పాపిరెడ్డిపల్లిలో వైయస్ఆర్‌సీపీ నాయకుడు కురుబ లింగమయ్య దారుణ హత్యకు గురయ్యాడు. ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ పాపిరెడ్డిపల్లికి వెళ్ళారు. ఆయన పర్యటనలో రాష్ట్రప్రభుత్వ వైఖరీ, పోలీసుల వైఫల్యం స్పష్టంగా కనిపించింది. హెలికాప్టర్‌లో జగన్ గారు ఆ ప్రాంతానికి వెడితే, హెలిప్యాడ్‌లో నిలిచిఉన్న హెలికాప్టర్ విండ్ షీల్డ్ పగిలిపోయిందంటే పోలీసులు ఏ మేరకు భద్రత కల్పించారో అర్థం చేసుకోవచ్చు. రెండు రోజుల ముందే ఈ పర్యటన ఉంటుందని అన్ని ప్రభుత్వ విభాగాలకు సమాచారం ఇచ్చి, అనుమతులు తీసుకున్న తరువాతే హెలికాప్టర్‌లో అక్కడికి వెళ్ళారు. హెలిప్యాడ్‌కు భద్రత కల్పించాల్సిన పోలీస్ అధికారులు అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించారు. మాజీ సీఎం, దేశంలోనే అత్యంత ప్రజాధరణ




కలిగిన నాయకుడుగా వైయస్ జగన్ పర్యటనకు వెడుతుంటే ఏ మేరకు భద్రత కల్పించాలనే అంచనా పోలీస్ యంత్రాంగానికి లేదా? కూటమి ప్రభుత్వం ప్రతిపక్షంలోని నాయకుడికి కల్పించే భద్రత ఇదేనా? ఒక మాజీ సీఎంకే రక్షణ కల్పించలేకపోతే రాష్ట్రంలో సామాన్యులకు ఏం రక్షణ కల్పించగలరు?వైయస్ జగన్‌కు భద్రతను తగ్గించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వైయస్ జగన్ వ్యక్తిగత భద్రతను, నివాసం వద్ద భద్రతను తగ్గించారు. ఆయన పర్యటనల సందర్భంగా పోలీసులు ఎక్కడా భద్రతా చర్యలను చేపట్టడం లేదు. చట్టాలను అనుసరించి పనిచేయాల్సిన పోలీసులు ఈ రాష్ట్రంలో కూటమి నేతల ఆదేశాల మేరకే పనిచేస్తున్నారు. ప్రభుత్వాలు వస్తూ ఉంటాయి, పోతుంటాయి. వ్యవస్థలు మాత్రమే శాశ్వతంగా ఉంటాయి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి లోబడి వ్యవస్థలు పనిచేయాలి. కానీ ఏపీలో రాజ్యాంగానికి తూట్లు పొడుతూ, రాజకీయ ప్రయోజనాల కోసమే ప్రభుత్వం, అధికారులు పనిచేస్తున్నారు. ఈ రోజు కూటమి అధికారంలో



ఉందని, చట్టాలకు విరుద్ధంగా వారు చెప్పినట్లే పనిచేస్తే, రాబోయే రోజుల్లో వైయస్ఆర్‌సీపీ మళ్లీ అధికారంలోకి వస్తుంది. చట్ట విరుద్ధంగా రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేసిన అధికారులు ఆరోజు చట్టం ముందు దోషులుగా నిలబడే పరిస్తితి వస్తుంది. శ్రీశైలంలోని మహానంది ప్రాంతంలో పర్యటకు వెళ్ళినా, ఇటీవల గుంటూరు మిర్చియార్డ్‌కు వెళ్లిన సందర్భంలోనూ ఒక్క పోలీస్ అధికారి కూడా భద్రతా ఏర్పాట్లలో కనిపించలేదు. చివరికి వైయస్ఆర్‌సీపీ శ్రేణులే వైయస్ జగన్ గారికి భద్రత కల్పిస్తూ రోప్ పట్టుకుని ముందుకు నడిచాయి. వైయస్ జగన్ గారికి ప్రత్యేక భద్రత కల్పించాలని కేంద్ర మంత్రులను కలిసి గతంలో వినతిపత్రాలు సమర్పించాం. మరోసారి ఈ పరిస్థితులను కేంద్రప్రభుత్వం దృష్టికి తీసుకువెడతాం. ఈ రాష్ట్రంలో అప్రజాస్వామిక పాలన సాగుతోంది. వైయస్ఆర్‌సీపీ నాయకులపై దాడులు చేస్తున్నారు, వారిని హతమారుస్తున్నారు. ఆ బాధిత కుటుంబాలను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పేందుకు వైయస్ జగన్ పర్యటిస్తుంటే, ఆయనకు కనీస భద్రతను కూడా కల్పించడం లేదు. అభిమానుల ముసుగులో అసాంఘికశక్తులు విండ్‌షీల్డ్ డ్యామేజీ పైనా అనుమానాలు కలుగుతున్నాయి. కొందరు దుండగులు, అసాంఘికశక్తులు ఒక పథకం ప్రకారం వైయస్ జగన్ అభిమానుల ముసుగులో ఆయన పర్యటనలో పాల్గొని దాడులకు పాల్పడుతున్నారు. గతంలో కూడా ఇదే తరహాలో రెండు పర్యాయాలు వైయస్ జగన్ పై దాడి జరిగింది. వైయస్ జగన్ గారికి భద్రత కల్పించే విషయంలో రాష్ట్రప్రభుత్వం బాధ్యత వహించాలి. ఒక మాజీ సీఎం, ఒక పార్టీ అధ్యక్షుడికి భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై లేదా? ఈ ప్రభుత్వం చేస్తున్న దుశ్చర్యలను ప్రజల్లోకి కూడా తీసుకుపోతున్నాం. అందరు అధికారులను మేం తప్పు పట్టడం లేదు. కేవలం పచ్చొక్కాలు వేసుకుని, చట్ట విరుద్ధంగా వ్యవహరించే పోలీసులను మాత్రమే మేం ప్రశ్నిస్తున్నాం. వ్యవహారశైలిని ఆక్షేపిస్తున్నాం.

# కష్టబడిన ప్రతి కార్యకర్తకూ గుర్తింపు ఉంటుంది.

**పని చేసిన కార్యకర్తలు, నాయకులకే పదవులు -గ్రామస్థాయిలో మన పనితీరును పరిశీలిస్తున్నారు.**

**క్షేత్రస్థాయి కార్యకర్తలతో నాయకులు సమన్వయం చేసుకోవాలి**

**-మచిలీపట్నం జిల్లా సమన్వయ సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర.**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, ఏప్రిల్, 08:**

ప్రభుత్వ పథకాలు, చేస్తున్న మంచిని గ్రామస్థాయిలో తీసుకెళ్లే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం పార్లమెంటు పార్టీ కార్యాలయంలో ఇంఛార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్, పార్లమెంటు పార్టీ అధ్యక్షులు, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ రావు ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. కుటుంబ సాధికార సారథులు, గ్రామ కమిటీలు, అనుబంధ కమిటీలు, జిల్లా కమిటీలు, రాష్ట్ర కమిటీల ఏర్పాటుపై దృష్టి పెట్టాలని సూచించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా క్షేత్రస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసుకుంటున్నామని, కార్యకర్తలు నాయకుల పనితీరును గుర్తించే పదవులు కూడా ఉంటాయని అన్నారు. గ్రామస్థాయిలో నాయకులు చేసే కార్యక్రమాలను కేంద్ర పార్టీ కార్యాలయం నుండి మానిటర్ చేస్తున్నారన్నారు. పదవులు తీసుకున్న వారు క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అలా కాకుండా ఇంట్లో కూర్చొంటే పార్టీ చూస్తూ ఊరుకోదనే విషయం గుర్తించాలన్నారు. నియోజకవర్గాల్లో నెలకున్న సమస్యలను పరిష్కరించేందుకు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ శ్రీకారం చుట్టారని తెలిపారు. కార్యకర్తలతో నేరుగా మాట్లాడి సమస్యల్ని తెలుసుకునేలా చర్యలు తీసుకొంటున్నారన్నారు. కుటుంబ సాధికార సారథులు ప్రభుత్వ పథకాలను, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 64 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నామని, వృద్ధులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేలు, బెడ్ రిడెన్ పేషెంట్స్ కి రూ.15 వేలు, కిడ్నీ బాధితులకు రూ.10 వేల చొప్పున పెన్షన్ అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనన్నారు. ఈ విషయాన్నిప్రతి ఇంటికీ వెళ్లి చెప్పాలి. ప్రతి కుటుంబానికి 3 గ్యాస్ సిలిండర్ల చొప్పున అందిస్తున్నాం. అదే సమయంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పి4 కార్యక్రమం గురించి కూడా విస్తృతంగా ప్రచారం చేయాలి. తద్వారా పేదలకు న్యాయం చేయడంతో పాటుగా, ఆర్థిక అసమానతల నిర్మూలనకు చర్యలు తీసుకోవడం సాధ్యమవుతుందని తెలిపారు. గతంలో రూ.2 లక్షలు ఉన్న బీమాను ప్రస్తుతం రూ.5 లక్షలకు పెంచాం. ప్రపంచంలో కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేసి, కార్యకర్తలకు అండగా నిలుస్తున్న ఏకైక రాజకీయ పార్టీ మనదేనన్నారు. పార్టీ మెంబర్ షిప్ కార్డుల్ని కూడా ప్రతి ఒక్కరికీ అందించాలన్నారు. పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించుకునే అతి పెద్ద వేడుక మహానాడు. ఆ మహానాడును.. జిల్లా స్థాయిలో నిర్వమించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. జిల్లా పార్టీ కార్యాలయం నిర్మాణానికి కూడా 2 ఎకరాల స్థలం సేకరించబోతున్నాం. వచ్చే ఏడాది నాటికి కొత్త పార్టీ కార్యాలయం అందుబాటులో ఉండబోతోందని తెలిపారు. నామినేటెడ్ పదవుల కేటాయింపులో కూడా పార్టీ అధిష్టానం చిత్తశుద్ధితో పని చేస్తోందని, కష్టబడిన ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా చూసుకుంటుందని మంత్రి కొల్లు రవీంద్ర హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకట్రావు, వర్లకుమార్ రాజా, కాగిత కృష్ణ ప్రసాద్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జల వనరుల శాఖ పై సమీక్షా సమావేశం నిర్వహించిన బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఏప్రిల్ 8:**

వేసవి కాలం లో బాపట్ల నియోజకవర్గంలో చేపట్టే పంట కాలువలు,డ్రెయిన్స్ ల ఆధునికరణ పనుల పై ఇరిగేషన్ అధికారులు మరియు నీటి సంఘాల కమిటిలతో బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులను పూర్తిగా విస్మరించింది అని అన్నారు కనీసం కాలువలో పార మట్టి గాని,గుర్రపు డెక్క గాని ఏమి తీయలేదు అని అన్నారు.కూటమి ప్రభుత్వం రాగానే నీటి సంఘాల కమిటీలు ఏర్పాటు చేసి నిరంతరం రైతులు అవసరాలు తెలుసుకుని దానికి తగట్టుగా అధికారుల ద్వారా ఎప్పటికప్పుడు ప్రణాళికలు సిద్ధం చేసి రైతుల కోసం పాటుపడుతుంది అని అన్నారు. అదేవిధంగా బాపట్ల నియోజకవర్గం లో టెండర్లు పిలిచిన పనులను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో జలవనురుల శాఖ సూపరడెంట్ ఇంజనీర్ వెంకటరత్నం మరియు డిఈలు, ఏఈలు, నీటి సంఘల ప్రెసిడెంట్ లు, వైస్ ప్రెసిడెంట్ పాల్గొన్నారు.

# లౌకికవాదానికి గొడ్డలి పెట్టు వంటి సవరణచట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రం

**-కాంగ్రెస్ పార్టీ మరియు ముస్లిం సంఘాల నాయకులు**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఏప్రిల్ 8 :**

భారతదేశ మూల సిద్ధాంతం అయిన భిన్నత్వంలో ఏకత్వానికి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం విఘాతం కలిగించే పరిపాలన సాగిస్తున్నది అనటానికి ప్రత్యక్ష నిదర్శనం వక్ఫ్ సవరణ చట్టం పార్లమెంట్లో ప్రవేశపెట్టి ఆమోదింప చేయడమేనని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు షేక్ నస్రుద్దీన్ షేక్ బాజీ షేక్ అమానుల్లా, షేక్ ఖాజాబుడే షేక్ సుభాని అన్నారు. అప్రజా స్వామికమైన లౌకికవాద వ్యతిరేకమైన వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకొని మైనారిటీలలో ఉన్న ఆందోళన అభద్రతా భావాన్ని పోగొట్టాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లకు చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మరియు ముస్లిం మైనారిటీ నాయకులు విజ్ఞప్తి చేశారు. లౌకికవాదానికి గొడ్డలిపెట్టుగా మారిన వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లను డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దార్ ద్వారా వినతి పత్రం పంపించారు. వక్ఫ్ సవరణ చట్టంద్వారా మైనారిటీల మనసులను గాయపరచడం తప్ప సాధించే ప్రయోజనం ఏమిటని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించారు. ప్రధానినరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజా వ్యతిరేక రాజ్యాంగ వ్యతిరేక మైనారిటీ వ్యతిరేక వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ అంశం ద్వారా ఐక్యంగా ఉన్న హిందూ ముస్లింల మధ్య అంతరం సృష్టించడం కోసం తద్వారా రాజకీయ ప్రయోజనం సాధించడం కోసం చట్టానికి సవరణలు చేశారని అన్నారు. ఈ ప్రజాస్వామిక చట్టాన్ని ఉపసంహరించుకునేంతవరకు దశలవారీగా ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ప్రజా వ్యతిరేకమైన సవరణ చట్టానికి వ్యతిరేకంగా న్యాయపోరాటంతో పాటు ప్రజాపోరాటం కూడా చేయడం జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ నసురుద్దీన్ నాదెండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ బాజీ చిలకలూరిపేట నియోజకవర్గ యస్సీ సెల్ అధ్యక్షుడు కాటూరి కోటేశ్వరరావు చిలకలూరిపేట మండల కాంగ్రెస్ నాయకుడు షేక్ అమానుల్లా చిలకలూరిపేట మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు షేక్




ఖాజా బుడే పట్టణ కాంగ్రెస్ మైనారిటీ నాయకులు షేక్ మాట్రిక్స్ సుభాని షేక్ రహీం షేక్ మహమ్మద్ రఫీ ఎస్సీ నాయకులు దావల మరియదాసు ఎర్రసాని కోటేశ్వరరావు పార్టీ నాయకులు రెడ్డెం నర్సిరెడ్డి కారుచోల స్వప్న కుమార్ షేక్ మస్తాన్ వలి షేక్ దాదాసాహెబ్ షేక్ మహమ్మద్ రఫీ షేక్ నాగుర్వలి షేక్ లాలూ సాహెబ్ షేక్ ఖాసిం సైదు కోవూరి రాజా, మిరియాల వెంకటరత్నం దాసరి శ్యాంబాబు, ప్రత్తిపాటి కోటయ్య పల్లె పోగు రాజు అల్లం సుబ్బారావు, కొండెపాగ ఐజయ్య దాడి వెంకటేశ్వరరావు భవనాసి సురేష్, వై.రవీంద్ర బాబు పెద్ద సంఖ్యలో మైనారిటీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.